# తెలుగు జ్యోతి

## తెలుగు కళా సమితి ప్రచురణ

దీపావళి ప్రత్యేక సంచిక : నవంబర్ - డిసెంబర్ 2021



చిత్రలేఖనంలో మొదటి బహుమతి

*చిలుకూరి హరి నందన*

'బోనాల పండగ'

**Telugu Jyothi**

Nov - Dec 2021

A Literary Magazine from

**Telugu Fine Arts Society**






Contact me about a career that can better your financial future while helping others with theirs.

**Thevan Theivakumar**
**Executive Partner**
CLF®

**Phone:** (732) 744-3763
**Cell:** (732) 319-8758
ntheivakuma@ft.newyorklife.com

**New York Life Insurance Company**
379 Thornall Street
8th Floor
Edison, NJ 08837

To learn more about our awards and recognition visit: www.newyorklife.com

SMRU1694783 (Exp. 9/30/2018) EOE M/F/D/V/SO

Insure. Prepare. Retire.

**Be good at life.**

తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org

## New Jersey

# Deepavali Celebrations

**Dec 4th, 2021**
**(Saturday)**
**2:30-10:30 PM**

**Venue :**
**Monroe Township Middle School, 1629 Perrineville Rd, Monroe, NJ 08831**



Srikanth Sandugu
*Singer*



Mounima
*Singer*



Deepthi
*Anchor/Singer*



Rajeev
*Singer*



Ananya
*Singer*

CHIEF GUEST



Stephen Dalina
*Monroe Mayor*

CHIEF GUEST



Shanti Narra
*Deputy Director*

- Cultural Performances (Singing & Dancing)
- Prize distribution for sports tournaments (Cricket, Tennis, Badminton, Volleyball)

**TICKETS**

| | |
|---|---|
| Member $8 | Member Family of 4 $30 (2 Adults & 2 Kids) |
| Non-Member $10 | Non-Member Family of 4 $38 (2 Adults & 2 Kids) |

FREE Surprise Gifts

Fashion Show

*Discounted Membership for $75. Offer ends by Dec. 31st*



Delicious Dinner

Shopping

For all registration details please visit tfasnj.org

- Fully Vaccinated
- Wear Masks
- Follow CDC guidelines

*Grand Sponsor*: MOVERS.Com

*Platinum Sponsors*: SOMIREDDY LAW GROUP, NEW YORK LIFE, NATS, ATA, TANA

*Gold Sponsors*: Balaji Flowers Usa, GENOMIC DIAGNOSTICS NA, SIDDHENDRA, NTERNET, TECH365, NATA

*Silver Sponsor*: VAR, AITA, SONA JEWELERS, COLDWELL BANKER REALTY Raymond E. Uman, Realtor Cell: 201-921-4395 E: raymond.uman@cbmoves.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| Sreedevi Jagarlamudi | 732-470-7055 | Bindu Yalamanchili | 908-240-3167 | Jyothi Gandi | 732-208-9599 |
| | | Anuradha Para | 201-312-5335 | Anuradha Dasari | 908-907-1502 |
| | | Srinivas Cheruvu | 732-447-6686 | Ravi Annadanam | 917-355-5503 |

*Media Support:*

mana tv HD, TV5 NEWS, TELUGU NRI RADIO, GNN, SAKSHI TV, US 1 TELEVISION, tv9, TVASIA TELUGU, GK TV, SUNRISE TV

# Telugu Fine Arts Society

## Board of Trustees : 2020 - 2022



**Sreedevi Jagarlamudi**
President



**Bindu Yalamanchili**
Secretary



**Jyothi Gandi**
Treasurer



**Anu Para**
Cultural Chair



**Anuradha Dasari**
IT Chair



**Srinivas Cheruvu**
Vice President / Membership Services



**Ravi Annadanam**
Community Chair

## Advisory Board



**Anand Paluri**
Chair



**Ram Kolluri**
Member



**Sudhakar Rayapudi**
Member



**Dr. Janani Krishna**
Member



**Hari Eppanapally**
Member

## Telugu Jyothi



**Utukuri Vignan Kumar**
Editor

# తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society, Inc.

A tax exempt and not for profit corporation: Tax Id# 22-2534166

13 Julie Court, Somerset, NJ 08873: http://www.tfas.net



**Board of Trustees 2020-2022**

**President**
**Sreedevi Jagarlamudi**
(732) 470-7055
*president@tfas.net*

**Secretary**
**Bindu Yalamanchili**
(908) 240-3167
*secretary@tfas.net*

**Treasurer**
**Jyothi Gandi**
16 Parker Road
Edison, NJ 08820
(732) 208-9599
*treasurer@tfas.net*

**Vice President/ Membership Services**
**Srinivas Cheruvu**
(732) 447-6686
*membership@tfas.net*

**Cultural**
**Anuradha Para**
(201)312-5335
*events@tfas.net*

**IT Services**
**Anuradha Dasari**
(908) 907-1502
*it@tfas.net*

**Community Services**
**Ravi Annadanam**
(917) 355-5503
*community@tfas.net*

**Advisors**
**Anand Paluri (Chair)**
**Sudhaker Rayapudi**
**Ram Kolluri**
**Dr. Janani Krishna**
**Hari Eppanapally**

**Telugu Jyothi**
**Vignan Kumar Utukuri**
Editor


**November 30, 2021**

## అధ్యక్షురాలి కలం నుండి...



ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు... ముందుగా తెలుగు కళా సమితి సభ్యులకు, ఆత్మీయులకు, శ్రేయోభిలాషులకు వినాయక చవితి మరియు దసరా శుభాకాంక్షలు. అలాగే మీ అందరికీ దివ్య వెలుగుల దీపావళి శుభాకాంక్షలు.

మనం ఈ Covid-19 మహమ్మారి నుండి ఇంకా బయట పడలేదు. మెల్ల మెల్లగా నార్మల్ గా రావడానికి events కండక్ట్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నాము. దానిలో భాగంగా ఈ సెప్టెంబర్ మరియు అక్టోబర్ మంత్ లో మా బృందం వివిధ కార్యక్రమాలతో బిజీగా ఉన్నాము.

September 26th న శ్రీ అయ్యగారి శ్యామసుందరం గారిచే రాగం, భావం, గీతం, సంగీతం మీద lecture demonstration series లో రెండవ సంగీత భరిత కార్యక్రమాన్ని Zoom ద్వారా నిర్వహించాము.

October 9th న అందరం కలిసి Burke's Park లో మా మొదటి inperson event Fall Family Fun (F3) ని నిర్వహించాము. ఈ కార్యక్రమంలో భాగంగా Fun Filled Fitness (F3) with Certified Zumba Instructor, Harini Potluri తో నిర్వహించాము. ఈ event ని అందరూ చాలా బాగా ఎంజాయ్ చేశారు. ఈ కార్యక్రమానికి మాతోపాటు ATA, TANA, NATS, NATA,TTA national organizations వారు పాల్గొన్నారు. ఇంకా ఎన్నో ఆటలు, పాటలతో మరియు Deccan Spice వారి విందు భోజనం తో ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది.

తరువాత Tennis, Cricket, Volleyball and Badminton sports competitions నిర్వహించాము. ఈ sports కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈసారి first time Badminton లో number of registrations లో new record సెట్ చేసాము. అలాగే ఫస్ట్ టైమ్ tournament లో మహిళలు పాల్గొన్నారు. ముందు ముందు ఈ tournaments అన్నిట్లో మహిళలు ముందుకు వస్తారని ఆశిస్తున్నాము. ఈ క్రీడలలో విజేతలైన వారికి బహుమతులు దీపావళి కార్యక్రమంలో అందచేస్తాము. Sports tournaments కి మాకు చేయూత నిచ్చిన volunteers అందరికీ మరియు Sponsors కి మా అందరి తరపున ధన్యవాదములు తెలుపుకుంటున్నాను.

December 4th దీపావళి కార్యక్రమాన్ని మీ ముందుకు తీసుకు రావడానికి సన్నాహాలు చేస్తున్నాం. ఆ విశేషాలతో మళ్లీ మీ ముందుకు వస్తాను.

మీ అందరినీ TFAS YouTube ఛానల్ (https://www.youtube.com/channel/UCkaznxGuQacYcUp0WAq7Jlg) కు subscribe చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను. మన యూట్యూబ్ ఛానల్ లో ఇప్పటివరకు మన తెలుగు కళా సమితి నిర్వహించిన కార్యక్రమాలను చూడగలరు.

Carona చీకట్లను పారదోలుతూ అందరికీ వెలుగులను వెదజల్లేలా ఈ దీపావళి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ---

సర్వేజనః సుఖినోభవంతు!!

మీ సేవలో
**జాగర్లమూడి శ్రీదేవి**
**అధ్యక్షురాలు**

# తెలుగు కళా సమితి
# Telugu Fine Arts Society



శరన్నవరాత్రుల వెలుగులు - శరత్చంద్రికల కాంతులు
సిరులొలికే చల్లని తల్లి చూపులు - మీ కొసగును శుభ సౌభాగ్యాలు

సభ్యులకు మరియు ఆత్మీయులకు

## విజయదశమి శుభాకాంక్షలు

*From*

**TFAS Executive Committee**

# విషయ సూచిక


| | |
|---|---|
| అధ్యక్షురాలి కలం నుండి | 5 |
| సంపాదకీయం | 8 |
| 2021 దీపావళి పోటీల బహుమతుల వివరాలు | 9 |
| ఎవరో వస్త్రారనీ – **దేవులపల్లి దుర్గాప్రసాద్** | 10 |
| 2021 క్రీడల పోటీల బహుమతుల వివరాలు | 15 |
| ఈ జీవితం – **రాంభక్త పద్మావతి** | 16 |
| దండ యాత్ర – **నోరి రాధిక** | 17 |
| మల్లెపూదండకు మంగళారతులు – **జొన్నలగడ్డ రామలక్ష్మి** | 20 |
| రెప్ప దాటని కన్నీళ్ళు – **అఫ్సర వలీషా** | 21 |
| హిమవన్నగం – **యాళ్ళ రాజేష్** | 23 |
| నేనున్నానని – **P.L.N. మంగారత్నం** | 29 |
| పుణ్యపురుషుడు – **జొన్నలగడ్డ రామలక్ష్మి** | 35 |
| నిదురించే తోటలోకి – **డా. ఎమ్. సుగుణరావు** | 39 |
| ఆకలి పాదయాత్ర! – **జడా సుబ్బా రావు** | 42 |


Opinions expressed in this volume are those of the authors and not of TFAS.

# సంపాదకీయం

The Economist పత్రిక వారు ప్రతి ఏటా ప్రకటించే ప్రజాస్వామ్య సూచిక (Democracy Index; https://en.wikipedia.org/wiki/Democracy_Index ) ల జాబితాలో USA, భారత దేశం రెండూ కూడా ఆరేడు సంవత్సరాలనుండీ దిగజారుతూనే ఉన్నాయి. అద్భుతమైన ప్రజాస్వామ్యం 100% అనుకుంటే 2015 -2020 మధ్య USA 80.5% నుండి కొద్దిగా 79.2% వరకూ పడితే భారత దేశం 77.4% నుండి చాలా కిందకి 66.1% కి పడిపోయింది. సరే పాకిస్తాన్ కన్నా మెఱుగే అన్నదొకటే సంతృప్తిలా ఉన్నది.

అదేమి చిత్రమో, ప్రపంచం లో చాలా దేశాలల్లో 2015 నుండి ప్రజాస్వామ్యాన్నుంచి దిగజారే పోకడలే ఉన్నాయి, సగటు సూచిక 55.5% నుండి 53.7% కి పడిపోయింది. సగటు ఉష్ణోగ్రత (Global Average Temperature) పెరగడం వలననా, దేనివలన ఈ దిగజారుడు అని ఆ పత్రిక వారు విశ్లేషించినట్లు లేదు. 'పాత రోజులే మంచివి లెస్తూ' అనే వాదం నేనెప్పుడూ ఖండిస్తుంటాను. రోడ్లూ రవాణా కానీ, ఆకలి దప్పుల విషయంలో కానీ, ఆయుః పరిమాణాలు కానీ ఏ విధంగా చూసినా మానవ జాతి పురోగమిస్తున్నది కానీ, దిగజారటం లేదు అని అందఱికీ నచ్చ జెప్తుంటాను. వైజ్ఞానిక పురోగతి వల్ల సంఘంలో సమాజంలో అన్ని విషయాలూ బాగు పడ్తాయని అన్నీ అందఱికీ అందుబాట్లోకి వస్తాయీ అని నా గట్టి నమ్మకం. కానీ ఈ సూచిక పద్ధతి చూస్తే "ఐనా అప్పటి రోజులు వేరు లేండీ" అంటూ కళ్ళ జోడు సవరించుకునే వాళ్ళ మాటలలో కొంత నిజం లేకపోలేదా అనిపిస్తున్నది. అసలు ఈ సూచిక అవసరమా, రష్యా, ఆఫ్రికా, తూర్పు యూరప్, USA, భారత దేశం ఇలా ఎన్నో చోట్ల, "ఎటు చూసిన నాటకాలే, ఎటు చూసిన బూటకాలే" అన్న పాత పాట గుర్తు రావటం లేదా అని ఎవరైనా ప్రశ్నిస్తే సమాధానం కష్టమేమో. నాటకాలూ బూటకాలూ ఎప్పుడూ ఉంటూనే ఉంటాయి, వాటితో బాటు నిజంకూడా ఉంటుందీ, నిజం పెఱుగుతుందీ అని నమ్మే నాలాంటి వాళ్ళకు ఇదొక కనువిప్పు.

నిజానికి కరోనా వైరస్ లేదూ ఏమీ లేదూ vaccine తీసుకోవద్దూ అని గావుకేకలు వేస్తున్న కొందఱు ప్రజలూ కొన్ని ప్రభుత్వాలూ చూస్తుంటే మనం ఏ రాతి యుగంలో ఉన్నాం, మనం సంపాదించిన విజ్ఞానం అంతా ఎక్కడికి పోయిందీ అని ఆశ్చర్యం వేస్తుంది. నిన్నటికి నిన్న Canada లో ఒకావిడ Vaccine వేసే వాళ్ళందఱినీ కాల్చి పారేయండీ అని ఒక తాఖీదు ప్రకటించిందట.

కానీ మన తెలుగు జ్యోతికి తమ రచనలు పంపిన రచయితలు మాత్రం కరోనా వైరస్ వలన ఎటువంటి అనర్థాలూ కలుగుతున్నాయో దాని వలన ముఖ్యంగా బీద ప్రజానీకం ఎన్ని అగచాట్లు పడ్తున్నారూ అని ఎంతో చింతిస్తున్నారు. అంటే సమాజంలో ఇంకా మంచి వాళ్ళున్నారు అని నమ్మకం పోకుండా కాపు కాస్తున్నారు. వారందఱికీ మా జోహార్లు. అటువంటి రచయితలకు బహుమతి ప్రదానం చేసి మా బాధ్యత కొంత మేం తీర్చుకున్నాం.


## సంపాదక వర్గం

ఊటుకూరి విజ్ఞాన్ కుమార్ (సంపాదకులు), ఉప్పల అనంత సుధాకర్, తాడేపల్లి కుమార్,
తిప్పాభొట్ల రవిశంకర్, తాతా వేంకట సత్య ప్రభాకర మూర్తి ,
బొగ్గవరపు లవ కుశ, రాచకుళ్ళ మధు

## తెలుగు కళా సమితి ప్రతినిధులు

పారా అనురాధ

# 2021 దీపావళి పోటీలలో బహుమతుల వివరాలు

తెలుగు జ్యోతి 2021 దీపావళి పోటీలలో విరివిగా పాల్గొన్న రచయిత్రీ రచయితలకు, తమ చిత్రాలు పంపిన చిన్నారులకు అందరికీ అభినందనలూ, ధన్యవాదాలు. ఈసారి కూడా అనుకున్న దానికన్నా చాలా ఎక్కువగా రచనలు వచ్చినందున, మా కళా సమితి వారు క్రితం ఏడాది లాగే కథలకీ కవితలకీ రెండు కాక మూడు బహుమతులు ఇవ్వాలని నిశ్చయించారు.

## కథలలో బహుమతులు

**మొదటి బహుమతి**: దేవులపల్లి దుర్గాప్రసాద్ గారు వ్రాసిన 'ఎవరో వస్తారనీ '

**రెండవ బహుమతి**: నోరి రాధిక గారు వ్రాసిన 'దండ యాత్ర'

**మూడవ బహుమతి**: దొండపాటి నాగజ్యోతిశేఖర్ గారు వ్రాసిన 'ప్రియ ధ్వని'

## కవితలలో బహుమతులు

**మొదటి బహుమతి**: రాంభక్త పద్మావతి గారు వ్రాసిన 'ఈ జీవితం'

**రెండవ బహుమతి**: జడా సుబ్బా రావు గారు వ్రాసిన 'ఆకలి పాదయాత్ర!'

**మూడవ బహుమతి**: ఉప్పల పద్మ గారు వ్రాసిన 'కనపడని పునాది'

## చిత్రలేఖనంలో మొదటి బహుమతి

చిలుకూరి హరి నందన వేసిన చిత్రం, 'బోనాల పండగ'

– తెలుగుజ్యోతి సంపాదక వర్గం


సభ్యులందరికీ దీపావళి శుభాకాంక్షలు.

మహారాజ పోషకులు శ్రీమతి కొల్లూరి గిరిజ, శ్రీ కొల్లూరి రామ్ గార్లు




# ఎవరో వస్తారనీ

## దేవులపల్లి దుర్గాప్రసాద్

(తెలుగు జ్యోతి కథల పోటీలో ప్రథమ బహుమతి గ్రహీత)

"ఉప్పుడేడకి తీసకెల్తన్నావురా నన్ను?" అని వెంకటి తన కొడుకుని ఆడగడం,

"నీకే తెలుస్తాదిలే. ఊరికే నస పెట్టక కూకో" అని తన చిన్న కొడుకు భూషణం కసరడం ఇప్పటికది పదోసారి.

ముంబైలో వాళ్ళ ఇంటి దగ్గిర ఎక్కిన ఆటో దాదర్ రైల్వే స్టేషన్ దగ్గర ఆగింది. తల్లిని, బెడ్డింగుని, ఒక సూట్కేసుని, బేగుని దింపాడు భూషణం.

ఆ రైల్వే స్టేషన్ దగ్గర మూసి ఉన్న పెద్ద గొడౌన్ వసారాలో సామాను దించి, తల్లితో "నువ్విక్కడే ఉండు" అని వెళ్ళాడు భూషణం.

తన సామన్లు ఒక మూలకి చేర్చి, చీరకొంగుతో మొఖం తుడుచుకుని అక్కడే కూర్చుంది వెంకటి.

చిన్నప్పటినుండీ కాయ కష్టం చేసిన శరీరం కావడంచేత, ఒంటికి అరవై ఏళ్ళు వచ్చినా తన పనులు తను చేసుకోవడం, వీలైతే ఒకరికి సాయం చెయ్యడం చేస్తూఉండేది.

భర్త స్టేట్ గవర్నమెంటులో నాలుగో తరగతి ఉద్యోగిగా పనిచేసి రిటైర్ అయ్యాడు. ఆదంపతులకి ఇద్దరు మగపిల్లలు ప్రయోజకులు కాని మగ పిల్లలిద్దరినీ తనకి తెలిసిన వాళ్ళ కాళ్ళు గడ్డాలు పట్టుకుని, ప్రార్థించి ప్రైవేటు కంపెనీల్లో ఏవో నామ మాత్రపు కొలువులు ఇప్పించగలిగాడు వెంకటి భర్త. వెంటనే ఇద్దరు కొడుకులకీ పెళ్ళిళ్ళు కూడా చేసేసి కన్నందుకు తమ బాధ్యత పూర్తి చేసామనిపించారు.

కొడుకులిద్దరూ ఒకడు ఢిల్లీలోనూ, ఒకడు ముంబాయిలోనూ సెటిల్ అయారు. వాళ్ళు ఆంధ్రప్రదేశ్ లోని, శ్రీకాకుళం జిల్లాలోని తాముండే పల్లెకి రారని, రాలేరని తెలుసు వెంకటి దంపతులకు. అదీ ఒకందుకు మంచిదే అనుకున్నారు. వృద్ధాప్యంలో వాళ్ళు చూస్తారని ఆ దంపతులెప్పుడూ ఆశించలేదు. తమ ఊర్లోనే సొంతింటిలో ఉంటూ, రెండు గేదెలు, రెండు ఆవులు పెంపకంతో వచ్చే ఆదాయం, ప్రభుత్వం వారిచ్చే పింఛను డబ్బులూ, నోటి మంచిదనమూ వీటితో వెంకటి, భర్తా బ్రతుకు గడుపుకొస్తున్నారు.

భర్త బతికున్నన్నాళ్ళూ బాగానే గడిచిపోయింది. భర్త చనిపోవడంతో ఇబ్బందులు మొదలయాయి వెంకటికి కొడుకుల రూపంలో. నెలానెలా తల్లికి వచ్చే పింఛను డబ్బులకు, అంతవరకూ తల్లీతండ్రీ పొదుపు చేసి దాచిన డబ్బులకు ఆశపడి కొడులిద్దరూ తమతో వచ్చేయమని తల్లిని విపరీతంగా బలవంతం చేసారు. ఆఊర్లో తెలిసిన పెద్దలచేత, తమ మేనత్తల చేతా చెప్పించారు. కొడుకుల సంసారాలు చూసి, మనవలతో ఉందామనే కడుపుతీపి లోపల ఎక్కడో చావక వెంకటి కూడా కొడుకుల మాటకు గట్టిగా ఎదురు చెప్పలేక వాళ్ళతో వెళ్ళిపోయింది. సొంతఊర్లో ఉన్న ఆవులూ గేదెలూ అమ్ముకుని, ఉన్న మూడుగదుల సొంతిల్లూ ఆడపడుచుకి అప్పచెప్పి ఢిల్లీకి పయనమయి వెళ్ళింది వెంకటి మొదటగా పెద్దకొడుకు దగ్గరికి.

మొదటి ఏడాది కొడుకులిద్దరిదగ్గరా చెరో ఆర్నెల్లూ ఉంది. కొడుకులిద్దరివీ కొద్దిపాటి జీతమొచ్చే ప్రైవేటు ఉద్యోగాలే. ఒక ఏడాదిలో తన దగ్గిర డబ్బులు వివిధ అవసరాలకి కొడుకులిద్దరూ తీసేసుకున్నారు. నెల నెల వచ్చే కొద్దిపాటి పెన్షన్ డబ్బులే తనకి గతి. అవి కూడా వాళ్ళే బేంక్ నుండి తీసుకు వచ్చి కొంత మాత్రమే చేతిలో పెట్టేవారు.

నాలుగు నెలల క్రితం, పెద్దకొడుకు దగ్గర ఢిల్లీలో ఉన్న తనని, చిన్నకోడలికి ఒంట్లో బాగులేదంటే ఇక్కడికి పంపారు. టైఫాయిడ్ రావడంతో చిన్నకోడలు మంచం పట్టింది. వెంకటి చిన్న కోడలికి శుశ్రూష చేస్తూ, ఇద్దరు పిల్లలున్న ఆసంసారాన్ని జాగ్రత్తగా చూసుకుంది. రెండు నెలల్లో చిన్న కోడలు తేరుకుంది.

ఇంతలో దేశం మీదకి కరోనా భూతం వచ్చి పడింది. దాంతో తను తిరిగి పెద్దకొడుకు దగ్గరికి వెళ్దామన్నా వెళ్ళలేక పోయింది. అప్పటినుండీ ఇంట్లో తన మీద ఏవో రకంగా విసుర్లు పడుతూనే ఉన్నాయి. అయినా పెద్దకొడుకు ఇంటికి వెళ్ళినా అక్కడకూడా తనని మర్యాదగా చూసే వాళ్ళెవరూ లేదు. ఎపుడూ చీత్కారాలు,కసుర్లు, అనాదరణలే. పూర్తిగా అసహాయురాలు, పరాధీన అయిన వెంకటి బ్రతుకు ఇద్దరి కొడుకుల ఇళ్ళల్లోనూ ఒకే రీతిగా దీనావస్థలో ఉంది.

గత వారం రోజుల బట్టి తను కొద్దిగా దగ్గూ, ఆయసంతో బాధపడుతోంది. ఒక నాలుగు రోజుల నుండి చిన్న కొడుకు కోడలి వ్యవహారంలో ఏదో తేడా మాత్రం కనబడుతోంది. నిన్నరాత్రి వాళ్ళిద్దరి మాటలూ తన చెవిన పడ్డాయి. "మీ యమ్మకి దగ్గూ, ఆయాసం వారం రోజులబట్టి తగ్గట్లేదు. ఆ యమ్మకేటి, అన్నీ అయిపోనాయి. ఆ కరోనా ఐతే మన పిల్లలకి ముందు అంటుకుంటాది. దానికేదో తోవ సూడు" కరాఖండిగా వినిపించింది చిన్నకోడలి గొంతు.

"నాను, అన్నయ్యతో మాటాడేనే. మన ముంబాయిలో ఎలా ఉందో, దిల్లీ లోనీ అలాగే ఉన్నాదంట. నా దగ్గిరికి ఇప్పుడు అమ్మని పంపించీకుమీ అంటన్నాడు"

"మరేటి మనం మాత్రం బరించగలమేటి? మనమిపుడు ఆయమ్మని ఆస్పత్రిలో సేర్చి లచ్చలు కర్సుపెట్టీగలమేటి?"

తల్లి వింటోందని గ్రహించి, "ఏటో సేస్తాలే. ఉపిడిక వల్లకో" అన్నాడు సాలోచనగా చిన్న కొడుకు భూషణం.

అందుకే, ఈరోజు ఆటోలో బయల్దేరిన దగ్గిరనుండీ ఏదో భయంతోనే అడుగుతోంది, ఎక్కడికి తీసుకెళ్తున్నావని. కొడుకేమీ చెప్పకపోవడం, తనని దించెళ్ళి ఇంకా రాకపోవడం చూసి ఆందోళన చెందింది. కొడుకు కోసం చాలా సేపు ఆతృతగా చూసింది. "సర్లె,

ఎక్కడికో ఎల్లాడు. వచ్చిన తరువాత ఆడే సెపుతాడు" అనుకుని తన బెడ్డింగు మీద తల వాల్చి పడుకుంది వెంకటి. అప్పటికి మధ్యాహ్నం రెండు గంటలయింది. ఇంటి దగ్గర ఇంత అన్నం తినేసి రావడంతో నిద్ర పట్టేసింది వెంకటికి.

★★★★★★★★★★★★★★★★

సాయంత్రమయింది. నిద్రలోంచి ఉలిక్కిపడి లేచింది వెంకటి. చుట్టూ చూసింది. ఆ గొడౌన్ వసారాలోకి మరికొంతమంది వచ్చి చేరారు. తన కొడుకు గుర్తుకు వచ్చాడు. వెంటనే తన దగ్గరున్న మొబైల్ ఫోన్ తీసింది. కొడుక్కి ఫోన్ చేసింది. ఫోన్ కలవట్లేదు. ఒక అరగంటైనా అలా ప్రయత్నం చేసింది. తన పక్కనున్నా వారిదగ్గరికి వెళ్ళింది. వచ్చీరాని హిందీతో వాళ్ళని అభ్యర్థించింది తన కొడుకుకి ఫోన్ చేసి పెట్టమని.

అదృష్టంకొద్దీ వాళ్ళూ తెలుగు వాళ్ళేకావడంతో వెంకటికి కొంత ఉపశమనం కలిగింది. వాళ్ళదగ్గరనుండీ కూడా చిన్నకొడుకు ఫోన్ కలవట్లేదు. పెద్దకొడుక్కి ఫోన్ చేసింది. ఆ ఫోన్ పలుకుతోంది కాని ఎవరూ ఎత్తట్లేదు.

నిమిషాలు గంటలయాయి. పొద్దు గూకింది. చీకటి వెంకటి జీవితంతోపాటూ ఆప్రాంతమంతా ఆవరించింది. గుడ్ల నీరు కక్కుకుంటూ, చిన్నకొడుకు వస్తాడులే అనే చిన్న ఆశతో రాత్రంతా కళ్ళల్లో వత్తులేసుకుని చూసింది.

తెల్లవారింది. రాత్రంతా నిద్రలేక మౌనంగా రోదిస్తున్న వెంకటిని చూసి అక్కడకు చేరిన వారు బాధపడ్డారు. వాళ్ళబ్బాయి కోసం చూస్తోందని తెలుసుకున్నారు. అందులో సతీష్ అనే కుర్రాడు ముందుకు వచ్చి," ఇదిగో పెద్దమ్మా! ఏడవమాకు. మాకేటి ముంబాయి కొత్తేమీ కాదు. నిన్ను మీ అబ్బాయి దగ్గర మావు దిగెడతాం" అన్నాడు.

"ఆడికేటైనా అయిందేటో బావు! ఫోన్ కూడా ఎత్తట్లేదు" అని బావురుమంది.

"ఏది ఆ నంబరు ఇయ్యి" అని నెంబరు తీసుకుని తను చేసాడు. రింగు అవుతోంది.

వెంకటి కూడావింటుందని స్పీకర్ ఆన్ చేసాడు ఆ కుర్రాడు. రింగవుతున్న ఫోన్ భూషణం భార్య ఎత్తింది.

"ఎవరండీ?"

"నేను సతీసండీ. బూసనం ఉన్నారా?"

'ఏవండీ ఇదిగో మీకే ఫోన్"

"ఎవరే" అంటూ నిద్రమత్తులో ఫోన్ అందుకున్నాడు భూషణం.

"మీఅమ్మగారు ఇక్కడ దాదర్ టేషన్లో ఉన్నారు. మీరే తీసుకొచ్చేరంటన్నారు."అన్న మాటలు విన్న వెంటనే భూషణానికి మత్తు వదిలింది.

"ఆ ఎవరండీ?ఎవరండీ?" అంటూ నటన మొదలెట్టాడు. చూచాయగా అతగాడి ఉద్దేశం అర్థమవుతున్నా వదలలేదు సతీష్.

"మీ అమ్మగారండీ. యెంకటి." అంటున్నాడు. ఫోన్ కట్ చేసేసాడు భూషణం.

ఈసారి కోడలెత్తింది ఫోను."మా అత్తగారు ఈఊర్లో నేరండీ. టేషన్లో ఉన్నావిడెవరో మాకు తెల్దు." అని విసురుగా సమాధానం చెప్పి ఫోన్ పెట్టేసింది.

అదంతా విన్న వెంకటి తనన్ని వదిలించుకోడానికి తను కన్నకొడుకు ఎంత నాటకమాడుతున్నాడోకదా అని గుండెలోతుల్లో గాయపడి అలా మ్రాంపడి పోయి చూస్తూ ఉండిపోయింది.

"అదేటమ్మా, నీ కొడుకూ కోడలూ అలగంటన్నారు? ఏటైనా గొడవపడి వచ్చీసినావేటి?" అడిగాడు సతీష్.

అక్కడున్న నలుగురూ వెంకటి చుట్టూ చేరారు."నేదు బాబూ!" అంటూ మొన్న రాత్రి కరోనా గురించి, తన్ను వదిలించుకోడం గురించి తను విన్న చిన్న కొడుకూ, కోడలు మాటలు చెప్పింది.

"ఛస్ ఈ ఎదవ కరోనా కాదు గాని, బతుకు తెరువులు మింగేసింది. మడుసుల మద్ద బందాలు తెంపేస్తోంది" అన్నాడు అక్కడ చేరిన వాళ్ళలో కొంచెం పెద్ద వయసు వాడిన సాంబయ్య.

"ఇగో పెద్దమ్మా నువ్వేటి గాబరా పడకు. మీ పెద్దబ్బాయికి ఫోన్ సేద్దాం." అన్నాడు సతీష్.

ఈసారి అక్కడ చేరిన వాళ్ళలో రాజారావు ఫోన్ నుండి చేసారు. వెంకటి పెద్ద కొడుకు ఫోన్ ఎత్తాడు. సతీష్ విషయం చెప్పాడు. అంతా విన్న ఆ పెద్ద కొడుక్కి, విషయ తీవ్రత అర్థమయింది. తమ్ముడు ఆ ముసల్దాన్ని వదిలించుకున్నాడు. తనకున్న ఈ రెండు గదుల ఫ్లాటుకి తల్లిని తీసుకొచ్చినా, తల్లికి కరోనావే అయితే వేరే గదిలో ఉంచలేడు. అలాగని హాస్పిటల్లో చేర్చలేడు. ఢిల్లీలో పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఎలాగోలా వదిలించుకోవాలనుకున్నాడు.

"మా అమ్మ గోరూ కాలం సేసి సానా కాలమైందండీ. మీరు ఎవరనుకుని ఎవరికి ఫోన్ సేస్తన్నారో" అని ఫోన్ పెట్టేసాడు.

ఆమాటలు విన్న వెంకటి ఒక్కసారి కట్టెలు తెగిన గోదారిలా అయిపోయింది. కడుపున పుట్టిన పిల్లలు తనని కాదు పొమ్మంటుంటే తనింక ఎందుకు బ్రతకాలి అనుకుంది. తనని పిల్లలు శాశ్వతంగా వదిలించుకున్నారని తెలుసుకుని గుండె పగిలేలా రోదించింది. ఆమె ఏడుపు చూసి అక్కడున్న అందరికీ హృదయం ద్రవించింది.

ఆరాత్రి అందరికీ భారంగానే గడిచింది. మర్నాడు తెల్లవారింది. పొద్దున్నే లేచి చూసే సరికి వెంకటి తన జాగాలో లేదు. తన సామాన్లు మాత్రం ఉన్నాయి. సతీష్, రాజారావు, సాంబయ్య గాభరా పడ్డారు. "ఏటి ముసల్ది ఏటైనా సేసీసుకుందేట్రా?"

"అయినా మనలో ఒకడైనా ఆయమ్మని కాసుకుని ఉండాల్సిందిరా రాత్రి. ఆ నాకొడుకులిద్దరూ ఎంత ఘరానా నాటకాలు ఆడేస్తన్నారు పాపం ఈయమ్మిని వగిలించుకోడానికి? ఎవలికైనా సచ్చిపోదామనే ఉంటాది" అని వాపోతున్నాడు సాంబయ్య.

ఇంతలో దూరం నుండీ నడుచుకుంటూ వస్తోంది వెంకటి. చేతిలో పల్దొం పుల్లలతో.

"ఏటమ్మా ఇంత పొద్దుగాలే ఏడకెలిపోనావు? నువ్వేటయాపోనని మేం గాబరా పడిపోతన్నాం"

"నానేటి అంత పిరికిదాన్ని కాదు బాబూ! మా మావ, ఈ కరోనా రాకముందే ఎప్పుడో సెప్పాడు ఈ కొడుకుల కాడికెల్లద్దే అని. నాను ఎలాగోనాగ బతికీగల్ను." అని గద్గదస్వరంతో అంటూ ఉబికి వస్తున్న కన్నీళ్ళు ఆపుకుంటూ "అక్కడ కాగు పుల్లలు దొరికినయి. మనందరికీ పల్దొంపుల్లలూ అట్టుకొచ్చేను" అంది వెంకటి.

వెంకటి పరిస్థితి చూసి జాలిపడిన కొంతమంది తాము వెంకటిని చిన్న కొడుకు దగ్గరికి దిగపెడతాం అన్నారు. వెంకటి ఒప్పుకోలేదు.

"నానిప్పుడు ఆల్లకి బరువైపోనాను బాబూ! ఈరోజు మీరెల్లి దింపినా రేపు మరోలా నన్ను ఒదిలించుకోరని ఉందా? ఆల్ల పంచన సేరి, ఆల్ల సేత తిట్లూ, తన్నులూ తినేకన్నా, ఈటేషన్లో అడుక్కుతినైనా బతికీగల్ను." దుఖం ఆపుకుంటూ తన ధృడనిశ్చయాన్ని చెపుతోంది వెంకటి.

ఒక రెండు రోజులకి అక్కడి వాతావరణానికి అలవాటు పడింది. తన చుట్టూ చేరిన వారందరూ వలస కూలీలని తెల్సుకుంది. ఆంధ్రప్రదేశ్ లోని తమ ప్రాంతమైన శ్రీకాకుళం జిల్లాకి చెందినవారని తెలియడంతో కొంత ప్రాణం లేచివచ్చినట్లైంది.

త్వరలో శ్రామిక రైళ్ళు నడుస్తాయని, వైజాగ్ వెళ్ళే రైళ్ళు దాదర్ మీంచే వెళ్తాయి కాబట్టి, వారం రోజుల ముందుగానే ఇక్కడికి చేరుకున్నారని తెల్సుకుంది.

వెంకటి మనసులో కలిగిన మొండి ధైర్యమో, ఇక ఇంతే తన జీవితం ఇలాగే గడవాలనే వాస్తవ పరిస్థితుల అవగాహనో లేదా ఇన్నాళ్ళూ తన కొడుకుల ఇళ్ళల్లో గడిపిన బానిస జీవితం నుండి ముక్తి దొరిందనే స్వేచ్ఛాభావమో తెలియదు కానీ, వెంకటి అక్కడికి వచ్చిన రోజు కన్నా, ఈ ఐదు రోజుల్లో మానసికంగా పుంజుకుంది. దగ్గూ, ఆయాసం కూడా క్రమంగా తగ్గాయి.

వెంకటిని చూస్తే సతీష్ కి తన పెద్దమ్మే గుర్తుకు వచ్చేది. అందుకే ఆమెకి చేరువయాడు. వెంకటికి కావాల్సిన, నీళ్ళూ, బ్రెడ్డూ, టీ లు తెచ్చిపెట్టడం, తను ఎటైనా వెళ్తే తన సామాన్లు చూడ్డం చేసే వాడు.

సతీష్ కి చిన్నప్పుడే తల్లీ, తండ్రీ చనిపోయారు. అతని పెద్దమ్మ అతనికి టెంత్ వరకూ చదువు చెప్పించింది. తను ఐ.టి.ఐ చదువుతున్నప్పుడే పెద్దమ్మ కూడా జబ్బు చేసి చనిపోయింది. ఇక ఆదరించే వారెవరూ లేక, తన ఊరివాళ్ళతో కలిసి ముంబాయి మహానగరంలో బ్రతుకు తెరువు చూసుకుందుకు వచ్చేసాడు. ఇపుడు తన తోటి ఊరివారైన కూలీలతో కలసి తిరుగు ప్రయాణం కడుతున్నాడు.

వెంకటికి కూడా సతీష్ అంటే అభిమానం ఏర్పడింది. "ఈ ముసల్దానికి ఏజలమలో ఋనపడిపోనావో బాబూ, ఈసాయాలు సెయ్యడానికి"అనేది.

"అదేటమ్మ, నిన్ను సూస్తే మా పెద్దమ్మలా ఉంటావు. నా పెద్దమ్మకి నేను సేసుకోనేటి?" అనేవాడు సతీషు. సతీష్ స్నేహితులు కూడా వెంకటికి సాయంగా ఉండేవారు.

వాళ్ళు ఎక్కాల్సిన శ్రామిక రైలు వచ్చేది మర్నాడే అని తెలిసింది. ముందుగా టిక్కెట్టులు తీసుకున్న వారినే ఎక్కనిస్తారని చెప్పడంతో అందరూ వంతులవారీగా వెళ్ళివస్తున్నారు టిక్కెట్లు తీసుకోడానికి.

"ఆపెద్దమ్మని కూడా మంతోటి తీసక పోదామా?" అడిగాడు సతీష్ తనతోటి వాళ్ళని.

"అవున్రా మనకే తాడూ బొంగరం నేదు. ఏటో ఇక్కడ కూలీలేక, ఉండలేక మన ఊరెల్లి పోతన్నాం గానీ, అక్కడేటి కలకటేరీ మనకోసం రెడీగా ఉన్నాదేటి? ఈ యమ్మని తీసకెల్లి ఎలా పోసిస్తావు?" అడిగాడు సాంబయ్య.

"అవున్రా నిజవే బాబాయ్ సెప్పింది. ఇక్కడుందనుకో ఈ కరోనా తగ్గిన తరవాతైనా ఆ కొడుకెదవ తీసికెల్తాడేటో ఈ యమ్మని" అన్నాడు రాజా రావు.

"ఈ కరోనా తగ్గడం, ఆడు తీసికెల్లడం అన్నీ జరిగే పనుల్లా అగపట్టం లేదేస్. అయినా సర్లే. సూద్దాం"అని సతీష్ వాళ్ళ మాటలతో ఆలోచనలో పడ్డాడు.

"నానూ టిక్కెట్టు తీసుకోడానికి వెల్తన్నా పెద్దమ్మా. కొంచెం సామాన్లు సూస్తుండు." ఆ మాటలు విన్న వెంకటికి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. నాలుగు రోజుల్లోనే మనసుకు దగ్గరైన కొడుకు లాంటి సతీష్ వెళ్ళిపోతాడంటే బాధవేసింది. అంతలోనే సర్దుకుంది. "ఈ పపంచమింతే. ఎవరి టైమొచ్చినపుడు ఆల్లెల్లిపోవాలి " అని తనని తాను సముదాయించుకుంది.

ఒక గంట గడిచిన తరువాత సతీష్ స్నేహితులు రాజారావు, సాంబయ్య పరిగెట్టుకుని వచ్చారు.

"పెద్దమ్మా! నిన్ను సతీష్ అర్జెంటుగా రమ్మంటన్నాడు. నీదగ్గర డబ్బులేటైనా ఉంటే పట్టుకెల్లు. ఇదిగో మన సాంబయ్య తీసుకెల్తాడు" అని రాజారావు తొందర పెట్టాడు.

తన దగ్గిర మిగిలిన పెన్షన్ డబ్బులు మూడువేలలో, రెండువేలు పట్టుకుని సాంబయ్య వెంట స్టేషన్లోకి వెళ్ళింది వెంకటి. అక్కడ అంతటా దూరం దూరంగా నిలబడ్డ పోలీసులు, నర్సులు వీళ్ళందరినీ చూసి గాభరా పడింది. ఒక టేబుల్ ముందు సతీష్ నిలబడి ఉన్నాడు. అక్కడే ఒక పోలీసు, ఒక నర్సు కూడా ఉన్నారు.

వెంకటిని చూస్తూ "ఈవిడేనా మీ పెద్దమ్మ?" అని హిందీలో అడిగాడు పోలీసు కానిస్టేబుల్.

"అవునండీ" అన్నాడు సతీష్ వినయంగా. "ఈవిడ చూస్తే అరవై ఏళ్ళ ఆవిడలా ఉంది. మరి అంత పెద్ద వాళ్ళని ఇపుడు అనుమతించకూడదే " అంటున్నాడు కానిస్టేబుల్.

"మీరే కొంచెం దయ చూడాలి. మతిస్థిమితం లేదు. పెద్దావిడ. మేమందరం ఎలిపోతే ఇక్కడ ఒక్కర్తే రోడ్ల మీద అడుక్కుతినాలి. చూసే దిక్కెవరూ లేరు. అందుకే మాతో పాటే తీసుకెల్తున్నాము" అని చెప్తున్నాడు సతీషు. ఆ మాటలకి నిజంగానే మతిస్థిమితం పోయింది వెంకటికి.

"అదేటి సతీషూ నన్నూ మీతో పాటే తీసుకపోతారా?" ఆశ్చర్యంతో అడుగుతోంది. ఆ బేలతనం, అమాయకత్వం చూసి కానిస్టేబుల్ కి కూడా జాలి వేసింది. "సరే ఈవిడకి కూడా చెక్ చెయ్యమ్మా" అని నర్సుకి చెప్పాడు.

ఆ తరువాత జరగాల్సినవన్నీ చకచకా జరిగిపోయాయి. శ్రామిక రైలు రావడం సతీషు బృందంతో పాటు వెంకటి కూడా రైలు ఎక్కేయడం జరిగిపోయాయి.

"నన్ను అడక్కుండా అంతలా బలవంతంగా రైలు ఎక్కించీసేవేటి బాబూ సతీషూ!" నిష్టూరంగా అంది వెంకటి

"పెద్దమ్మా, నేను యెల్తున్నానంటే నీ కల్లల్లో నీల్లు సూసాను. నాక్కూడా ఏదో కెలుకుతాంది. మావు ఎలిపోతే ఈ మాయదారి ముంబయిలో నిన్నెవడు సూస్తాడూ, నువ్వెలాఉంటావని. అందుకే మల్లాగట్టిగా అనుకున్నా నిన్నూ తీసుకెలిపోదామని మాతోపాటూ." అని చెప్పాడు సతీషు.

“ఆడికి మొదటినుండీ నిన్నూ మాతోపటూ అట్టుకొచ్చేద్దామనే ఉందమ్మా. మేమే అడ్డు చెప్పినాం. కానీ ఆడి మాటే సరి అనిపించింది తర్వాత" అన్నాడు సాంబయ్య.

"నీకెందుకునాయనా బారం? నాను ఏదో సూసుకుంతాలే."

"మరలా అనమాకు. నువ్వు సూసుకోవాల్సింది నన్నే పెద్దమ్మా. " అని భావోద్వేగంతో వెంకటి కాళ్ళమీద పడ్డాడు సతీషు.

"ఆడికీ ఎవరూ నేరమ్మా. పెద్దదానివి కదా నువ్వు కాస్త దగ్గిరుంటే ఆడి బాగోగులు సూసుకునే పెద్ద దిక్కు ఆడికీ ఉన్నట్టుంటాది. నీకూ ఈపెద్ద వయసులో కన్నుకొచ్చినా, కాలుకొచ్చినా సూడ్డానికి ఆడి సాయముంటాది. ఆ దేవుడే మిమ్మల్నిలా కలిపాడనుకోండి. మనలాంటి పేదోల్లం మనలో మనవే సాయం సేసుకోవాలా. ఎవరో వస్తారనీ ఏదో సేస్తారనీ కూకుంటే ఏటీ అవదు." అని చెప్పాడు సాంబయ్య.

"ఈ కరోనా పున్యామా అని అరవై యేల్లకి నాకొక నడిచొచ్చే కొడుకు పుట్టాడు" అని సంబర పడింది వెంకటి.



***దేవులపల్లి దుర్గాప్రసాద్,***
***MBA (HR &Mktg)***
***Andhra University***

*విశాఖపట్టణం ఉక్కు కర్మాగారంలో, కార్పోరేట్ కమ్యూనికేషన్స్ విభాగంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్. పుస్తకాలు చదవడం, కవితలు, కథలు రాస్తుండడం , నాటికలలో నటించడం మొదలైనవి నా ప్రవృత్తి. దాదాపు పది రచనలకు బహుమతులు అందుకున్నాను. "ఆవిర్భవ" పక్ష పత్రికలో "స్వేహస్వరం" అనే శీర్షికన కోలమనిస్టుగా వ్యాసాలు అందించాను. **"అక్షరవిలాసం"** అనే పేరుతో 2019వ సంలో, నాకవితా సంపుటి వెలువడింది. ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం ద్వారా నా కవితలు, కథానికలు, వ్యాసాలు వినిపించడం జరిగింది.*



తెలుగు కళా సమితి
Telugu Fine Arts Society
A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org
New Jersey
TFAS BADMINTON Tournaments
(SINGLE & DOUBLES) 2021
TOURNAMENT DATE :
October 24 th, 2021
Location:
Monroe Sports Center,
Monroe.
Time: 7:30-11 AM
Categories:
Boys &Girls -16 yrs. and under
Men & women – 17 yrs. and above
Last date to Register: October 22nd, 2021
Rules & Registration @ www.tfasnj.org
Registration Fee: Singles: $20 per person
Doubles: $20 per person ($40 per team)
For more details Contact:
Rama Krishna Seethala, rseethala@gmail.com
Dasaratha Reddy, 732-983-8418, dasaratharamareddy1982@gmail. com
Sreedevi Jagarlamudi 732-470-7055
Bindu Yalamanchili 908-240-3167
Anuradha Para 201-312-5335
Srinivas Cheruvu 732-447-6686
Jyothi Gandi 732-208-9599
Anuradha Dasari 908-907-1502
Ravi Annadanam 917-355-5503




తెలుగు కళా సమితి
Telugu Fine Arts Society
A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org
New Jersey
TFAS
VOLLEYBALL
TOURNAMENTS
TOURNAMENT DATES :
October 30th & 31st, 2021
Location:
Plainsboro
Last date to Register:
October 28th, 2021
Rules & Registration @ www.tfasnj.org
Registration Fee: $100 per team
CASH PRIZES
For more details Contact:
Rama Krishna Seethala, rseethala@gmail.com
Raju Gadiraju, 609-240-2745, sgadiraj@yahoo.com
Sreedevi Jagarlamudi 732-470-7055
Bindu Yalamanchili 908-240-3167
Anuradha Para 201-312-5335
Srinivas Cheruvu 732-447-6686
Jyothi Gandi 732-208-9599
Anuradha Dasari 908-907-1502
Ravi Annadanam 917-355-5503




తెలుగు కళా సమితి
Telugu Fine Arts Society
New Jersey
TFAS
CRICKET
TOURNAMENT 2021
TOURNAMENT DATE :
September 18 th & September 19th
Last date to Register:
September 4th
Registration Fee:
$150 per team
Location:
PLAINSBORO
Rules & Registration @
www.tfasnj.org
Cash Prizes
For more details Contact:
Rama Krishna Seethala : rseethala@gmail.com
Sai Naduri: 732-648-3577, saibaban@gmail.com
Sreedevi Jagarlamudi 732-470-7055
Bindu Yalamanchili 908-240-3167
Anuradha Para 201-312-5335
Srinivas Cheruvu 732-447-6686
Jyothi Gandi 732-208-9599
Anuradha Dasari 908-907-1502
Ravi Annadanam 917-355-5503




తెలుగు కళా సమితి
Telugu Fine Arts Society
New Jersey
TFAS
TENNIS
TOURNAMENT
TOURNAMENT DATE :
September 11th & 12th
Location:
PRINCETON AREA
Singles: $10 per person
Doubles: $10 per person ($20 per team)
CATEGORIES:
• Boys & Girls
Seniors (13 yrs & above)
Juniors (12 yrs and below)
• Open Men's Singles & Doubles
• Seniors doubles (above 55 yrs)
Registration Last Date :
September 8th
Rules & Registration @ http://www.tfasnj.org
For more details Contact:
Rama Krishna Seethala, rseethala@gmail.com
Naren Bandaru, 973-820-3260, naren493@gmail.com
Vijay Saradhi Nara, 917-371-8139, vijaynaramail.com
Sreedevi Jagarlamudi 732-470-7055
Bindu Yalamanchili 908-240-3167
Anuradha Para 201-312-5335
Srinivas Cheruvu 732-447-6686
Jyothi Gandi 732-208-9599
Anuradha Dasari 908-907-1502
Ravi Annadanam 917-355-5503

# 2021 క్రీడల పోటీల బహుమతుల వివరాలు

## BADMINTON

**MENS' SINGLES**

1 ST PLACE: **PALLAV KAPUR**
FINALIST: **JITENDRA GUPTA**

**MENS' DOUBLES**

1 ST PLACE: **RAJ & CHAKRI**
(Chakradhar Karri, Rajgopal Sankaranarayanan)
2 ND PLACE: **SMASHERS**
(Ezhilan Chakravarthy & Ajit Mohapatra)

**BOYS SINGLES**

1 ST PLACE: **SAATVIK DINESH**
2 ND PLACE: **KRISHNA SAI AKULA**

**GIRLS SINGLES**

1 ST PLACE: **DHWANI BINU**
2 ND PLACE: **HARINI KARRI**

**LADIES DOUBLES**

1 ST PLACE: **PERSIS**
(Lakshmi Chakka & Sarada)

**JUNIOR DOUBLES**

1 ST PLACE: **SILVER DRAGON**
(Dhwani Binu, Sinchan Kurtakoti)

## TENNIS

**BOYS & GIRLS Senior**

1ST PLACE: **RUSHIL KAMARAJU**

**BOYS & GIRLS Junior**

1ST PLACE: **JANVI KOTHAGUNDLA**

**MENS SINGLES**

1 ST PLACE: **RAJU GOTTUMUKKALA**
2 ND PLACE: SREEDHAR BOYINENI

**MENS DOUBLES**

1 ST PLACE: **SUNEEL NALLAGONDA & DATTU TANUGULA**
2 ND PLACE: **PRAHLAD VISHNUBOTLA & KRISHNA RAMA**

## VOLLEYBALL

1 ST PLACE: **MONROE WARRIORS**
**Captain**: Santhosh Shan
**Vice-Captain**: Sridhar K
**Team Members**: Shree, Sreedhar, Srikanth, Raj, Vasista, Aman, Jay

2 ND PLACE: **NET NINJAS**
**Captain**: Dasarath Reddy
**Vice-Captain**: Venkat Rao
**Team Members**: Raghu Varma, Mani, Kuberan, Raju, Bharath, Raman, Shiva

## CRICKET

WINNER: **GLADIATORS**
**Captain**: Sreedhara Raju
**Vice-Captain**: Sanju Shanmuga
**Team Members**: Varaprasad, Dileep, Vineet, Anand, Alpesh, Naveen, Bharath, Srinivas, Rajul, Sankara, Javed, Venkatesh, Shiva

RUNNER UP: **MJ MAVERICKS**
**Captain**: Gowtham Chettipalle
**Vice-Captain**: Prabu Rajamanickam
**Team Members**: Venkat, Anil, Nattu, Raj, Koushik, Harsh, Vamsi, Bharat, Swaroop, Santhosh, Suri, Sunil, Rajesh

COLDWELL BANKER | REALTY
Raymond E. Uman, Realtor
302 Route 202/206, Bedminster, NJ 07921
Cell: 201-921-4395, Office:908-658-9000
Email : raymond.uman@cbmoves.com

# ఈ జీవితం

**రాంభక్త పద్మావతి**

చుట్టూ ముసురుకుంటున్న
చిక్కని చీకట్లను తొలుకుంటూ
ఒక్కొక్క మిణుగురునూ ఏరుకుని
పదిలపరచుకోవాలి

అరవిరిసిన పూలనడిగి
కాస్త పరిమళాన్ని లోపలకు ఒంపుకోవాలి

వెన్నెలకొలనులోంచి
కొంత చల్లదనాన్ని చేదుకోవాలి

లోతైన సముద్రపు గాంభీర్యాన్ని
తీరాన్నెలాగైనా తాకి తీరాలనే
ఓర్పు నేర్పులను నేర్చుకోవాలి

మలినాలను ఎప్పటికప్పుడు
కడిగేసుకుంటూ
అలల మువ్వల సంగీతధ్వనులతో
అందమైన నదిలా ప్రవహించాలి

ప్రకృతి ఎంత మంచి గురువు
రాలుతున్న ఆకులను లెక్కగట్టకుండా
కూలుతున్న మానులను చూసి
వెనకడుగు వేయకుండా
చిగురులు తొడుగుతూ ఉండాలని
పాఠాలు నేర్పుతూ ఉంటుంది
సునామీలతో భూకంపాలతో పోరాడి
అలసినా
మళ్ళీ ఆకుపచ్చగా నవ్వుతూ
దీవిస్తూనే ఉంటుంది

ఎంత చిన్నదో
అంత అపురూపమైనది కదా ఈ జీవితం
నడక దారులలో
అడుగడుగూ సుతిమెత్తగా వేస్తూ
ఘడియ ఘడియకూ నీడలు సాగినట్టు
మనలను మనం
ఆకాశమంత విశాలం చేసుకోవాలి
చుట్టూ ఎందరున్నా
మరి కొందరికి
మనసులో చోటు కల్పించగలగడం
ఎంత అదృష్టం కదా

***రాంభక్త పద్మావతి***



*2017 నుండి కవిత్వం రాస్తున్నాను. అప్పుడప్పుడు కథలు, సామాజికస్పృహ కలిగిన లఘుచిత్రాలకు రివ్యూలు, కవితాసంకలనాలకు రివ్యూలు రాసాను.*

*2020లో నా మొదటి కవితాసంపుటి "కొత్తవేకువ" 2021లో నా మొదటి కథాసంపుటి "కురిసి అలసిన ఆకాశం" వచ్చాయి. ఎన్నో కవితలకు కథలకు పోటీలలో బహుమతులు అందుకున్నాను.*

*సాహిత్యఅకాడమీ వారి ఆన్ లైన్ కవితాపఠనం కార్యక్రమం 2021లో పాల్గొన్నాను*

# దండ యాత్ర

నోరి రాధిక
(తెలుగు జ్యోతి కథల పోటీలో ద్వితీయ బహుమతి గ్రహీత)

వీధిలో చాలా కోలాహలంగా వుంది. స్నానం చేసి తల తుడుచుకొంటున్న దేవుడికి బయట నుండి ఆ హడావిడి వినిపిస్తే గబగబా బయటకు వచ్చాడు. వీధిలో ఏదో వూరేగింపు వెళ్తోంది. ఎవరో రాజకీయ నాయకుడు కాబోలు, మెళ్ళో పూలదండలతో, తల మీద తెల్లటి టోపీని పెట్టుకుని ఒక పెద్ద వాహనం మీద వెళ్తున్నాడు. ఒక పెద్ద మైకు పట్టుకుని గట్టిగా అరుస్తూ ఏదో వుపన్యాసం ఇస్తున్నాడు. చుట్టూ చాలామందే వున్నారు. పక్కనే ఒక చిన్న పిల్లాడు కూడా వున్నాడు. అతని వేషధారణ కూడా అచ్చం ఆయనలాగానే వుంది. అతని మెళ్ళో కూడా పూలదండలు వున్నాయి. దేవుడి కళ్లన్నీ ఆ పూలదండలమీదే వున్నాయి. తన మెళ్ళో కూడా అలాంటి పూలదండలు వుంటే ఎంత బాగుండేదో! పూలంటే తనకెంత ఇష్టమో! మెడనిండా పూలదండలు వేసుకుని, గుండెలమీద అవి మెల్లగా వూగుతూ, ఆ పరిమళాలు ముక్కుల్లోకి వెళుతూవుంటే, అబ్బ, ఎంత బాగుంటుందో!

ఇంతలో ఆయన తన వుపన్యాసం కొంచెం ఆపాడు. ఏవో పొట్లాలు, జనంలోకి విసిరాడు. తన పక్కనేవున్న పిల్లాడి చేత కూడా ఏవో పొట్లాలు జనంలోకి విసిరేయిస్తున్నాడు. వారిద్దరితోపాటు వాహనం మీద మిగిలినవారు కూడా ఆ పొట్లాలేవో అందరిలోకి విసిరేస్తున్నారు. జనం అందరూ గట్టిగా అరుస్తూ ఆ పొట్లాలని అందుకోవటానికి ఎగబడుతున్నారు. ఇంతలో ఒక పొట్లం ఎగిరి వచ్చి దేవుడికి కొంచెం దూరంలో పడింది. దేవుడు పరిగెత్తుకెళ్లి దాన్ని అందుకుని చప్పున విప్పాడు. దానిలో ఒక లడ్డు, ఒక కోవాబిళ్ళ, కాస్త బూంది వున్నాయి. ఆశగా అదంతా గబగబా తినేసాడు. కొంచెం దూరంలో ఇంకో పొట్లం కనిపించింది. గబగబా పరిగెత్తుకెళ్లి దాన్ని కూడా అందుకున్నాడు. కానీ అతని దృష్టి మాత్రం వాళ్ళ మెళ్ళో వున్న పూలదండల మీద నుండి పోలేదు. కాస్సేపట్లో వూరేగింపు అక్కడినుండి పక్కవీధిలోకి వెళ్ళిపోయింది. లోపలి నుండి ఎవరో పిలిస్తే దేవుడు కూడా లోపలికి వెళ్ళిపోయాడు. ఏ పని చేస్తున్నా అతని చెవులు వీధిమీదే వుండేవి, ఆ వూరేగింపు మళ్ళీ వస్తుందేమోనని. అతని మనసంతా వారిచ్చే లడ్డులు, పాలకోవాల కంటే వాళ్ళ మెడలో వున్న ఆ పూలదండల మీదే వుంది.

కానీ ఒక వారం, పది రోజులపాటు మళ్ళీ ఏ వూరేగింపులూ ఆ వీధి వైపు రాలేదు. కానీ ఒక రోజు పెద్ద డప్పుల శబ్దం వినిపించింది ఆ వీధిలో. దేవుడు పరిగెత్తుకుంటూ వచ్చాడు వీధిలోకి. ఎవరో ఒకాయన, గుండు తల, వెనక చిన్న పిలక కూడాను, పంచ కట్టుకుని, పైన పెద్ద ఉత్తరీయం కప్పుకున్నాడు. మెడలో ఒక పెద్ద పూలదండ వేసుకున్నాడు. చేతిలో శివుడిది, ఒక పెద్ద పటం వుంది. ఆయనతో పాటు వున్నవారంతా అలాంటి బట్టలే వేసుకున్నారు. హరహర మహాదేవ, శంభోశంకర అంటూ గట్టిగా అరుస్తున్నారు. దేవుడు గేటు బయట నిలబడి అదంతా చూస్తున్నాడు. వాళ్ళు పొట్లాలేమీ విసరలేదు. ఎవరో అంటున్నారు, ఆ శివుడి పటం పట్టుకున్నాయన కాశీ వెళ్లి వచ్చాడట. ఇలా పుణ్యతీర్థాలకు వెళ్ళినవారు ఇంటికి వచ్చిన తర్వాత తమ ఇంటికి అందరినీ పిలిచి, వారికి భోజనం పెట్టి, వారి యాత్రావిశేషాలన్నీ అందరితో పంచుకుంటారుట. ఇవాళ ఈ వూరేగింపు అయిన తర్వాత వాళ్ళింట్లో అందరికీ ఆయన కాశీసమారాధన చేస్తాడట.

దేవుడు ఈ మాటలు వినగానే చప్పున ఆ గుంపులో కలిసిపోయాడు. వాళ్ళతో పాటు శివుడి నామం జపించుకుంటూ వాళ్ళింటికి వెళ్ళిపోయాడు. ఆయనతో పాటు కొంతమంది లోపలికి వెళ్ళారు. పూజలు, కబుర్లు, భోజనాలు చేస్తున్నారు కాబోలు. దేవుడితో పాటు ఇంకొంతమంది బయటే వుండిపోయారు. ఇంతలో లోపలి నుండి ఎవరో వచ్చి వాళ్లకు కూడా బయట ఆకులు పరచి భోజనాలు పెట్టారు. దేవుడు భోజనం చేస్తున్నాడు. కానీ మనసంతా ఆ పూలదండల పైనే వుంది. భోజనంతో పాటు వాళ్ళు ఆ దండలు కూడా కొన్ని ఇస్తే బాగుండును అనుకుంటున్నాడు మాటిమాటికీ.

కానీ అలా ఏమీ జరగలేదు. భోజనాలు అయిపోయాయి. అందరూ వెళ్లిపోయారు. దేవుడు అక్కడే పంపు దగ్గర చేతులు కడుక్కుని, నీళ్లు తాగుతున్నాడు. ఇంతలో ఒకావిడ ఒక పెద్ద గంప తీసుకొచ్చి అక్కడ గట్టు మీద పెట్టి లోపలికి వెళ్ళిపోయింది. దేవుడు ఒక్కసారి ఆ గంపలోకి తొంగి చూసాడు. అతని ముఖం ఒక్కసారి చిరునవ్వుతో విచ్చుకుంది. ఆ గంప నిండా పూలదండలున్నాయి. దేవుడు ఇంక ఏమాత్రం ఆలస్యం చేయదలుచుకోలేదు. ఒక్కసారి చుట్టూ చూసాడు. దగ్గరగా ఎవ్వరూ లేరు. కొంచెం దూరంలో గుమ్మం దగ్గర నలుగురైదుగురు గుంపుగా ఏదో మాట్లాడుకుంటున్నారు. దేవుడు ఇదే అదను అనుకొన్నాడు. గభాలున గంపలోకి చెయ్యి పెట్టాడు. చేతికి అందినవి గట్టిగా పట్టుకుని మళ్ళీ ఇంకోసారి చుట్టూ చూసాడు. ఎవరూ గమనించకముందే వేగంగా బయటకు పరుగుతీసాడు. వెనకాల ఏదో గలభా వినిపిస్తోంది. తనగురించేనేమో తెలీదు. వెనక్కి చూడాలంటే భయంగా వుంది. ఆయాసం వస్తోంటే ఎక్కడన్నా కాస్త ఆగుదామనిపించింది. ఆ పక్క సందులోకి మలుపు తిరిగితే అక్కడొక హనుమంతుడి గుడి వుంది. అక్కడ ఆగి ఒక్క నిముషం కాస్త వూపిరి తీసుకోవచ్చు అనుకున్నాడు. గుడి చేరుకున్న తర్వాత చేతుల్లోని పూలదండ వైపు చూసుకున్నాడు. హడావిడిలో సరిగ్గా గమనించలేదు కానీ పెద్ద చేమంతుల దండ అది. అందుకే చేతులంత బరువెక్కిపోయాయి అనుకున్నాడు. ఆత్రంగా ఆ దండను మెళ్ళో వేసుకున్నాడు. చేమంతుల ఘుమఘుమలు ముక్కులకు తాకుతున్నాయి. బరువుగా వుంది. అయినా ఆశకొద్దీ దాన్ని అలాగే మెళ్ళో వుంచుకున్నాడు. తన్మయంగా ఆ పూలను ఒక్కసారి తమకంతో

తాకాడు. ఒక్కసారి చుట్టూ చూస్తే అక్కడ విపరీతంగా వున్న జనం కనిపించారు. ఇవాళ ఏదన్నా పర్వదినం కాబోలు, అందుకే ఇంత రద్దీ అనుకున్నాడు. కొంతమంది అతని వైపు, అతని మెళ్లోని పూలదండ వైపు వింతగా చూస్తున్నారు. అతని రూపురేఖలకి, ఆ మెళ్లోని దండకు ఏమాత్రం పొంతన కనిపించటం లేదు. పైగా అతని వాలకం ఏదో కంగారుగా వున్నట్లు తెలిసిపోతోంది కూడాను.

ఇంతలో ఒక చిన్న పిల్లవాడు దేవుడి దగ్గరికి వచ్చి అతని మెడలోని దండని లాగటం మొదలెట్టాడు. దేవుడు ఒక్కసారి అతన్ని విదిలించుకుని లోపలికి పరిగెత్తాడు. ఆయాసంతో రొప్పుతూ కొంచెం ఆగి చూస్తే ఎదురుగా ఎవరో ఇద్దరు పిల్లలు, వాళ్ళ అమ్మ కాబోలు, ఆవిడ చెయ్యి పట్టుకుని బుడిబుడి నడకలు నడుస్తూ కనిపించారు. ఒక్క క్షణం అయిన తర్వాత ఆవిడ ఒకరిని ఎత్తుకుని ఇంకొకరిని మెల్లిగా నడిపిస్తోంది. మధ్యమధ్యలో వారిని ప్రేమగా ముద్దు పెట్టుకుంటోంది. చూస్తున్న దేవుడి మనసు బాధతో మెల్లిగా మూలిగింది. ఈర్ష్యతో రగిలింది. అమ్మ, అమ్మ అనుకున్నాడు మనసులో అప్రయత్నంగా. తనకి అమ్మేవరో తెలీదు. నాన్నెవరో అసలే తెలీదు. ఎప్పుడు, ఎవరికి, ఎక్కడ పుట్టాడో అంతకంటే తెలీదు. తెలిసిందల్లా తను ఒక అనాధ, తనకెవ్వరూ లేరు అని. ఏదో ఆ అనాధ శరణాలయంలో పెరుగుతున్నాడు. వాళ్ళు పంపించిన స్కూలులో చదువుకుంటున్నాడు. అంతే! తనని ప్రేమించి, లాలించి, ముద్దులాడేవారు ఎవ్వరూ లేరు. ఈ ప్రపంచంలో తను ఒక ఒంటరివాడు. అందుకే మెడలో ఒక చిన్న పూలదండ వేసుకోవాలి అన్న అతి సామాన్యమైన కోరిక కూడా ఇన్నేళ్లుగా తీరలేదు. ఈనాడు కూడా తనంతట తను ప్రయత్నం చేసుకుని, ఆఖరికి, మరి దొంగతనం అంటారేమో కూడాను, తనకు సరిగ్గా తెలీదు, అలా ఒక పూలదండని సంపాదించి అతి కష్టం మీద తన కోరిక తనే తీర్చుకున్నాడు. అసలు మనుషులందరూ ఆ దేవుడి పిల్లలట, మాస్టారు చెప్పారు. మరి అలాంటప్పుడు దేవుడు తన విషయంలో ఇలా ఎందుకు చేసాడు? ఆ పిల్లలందరికీ అమ్మ, నాన్న వున్నారు. మరి తనకెందుకు లేరు? తనేం పాపం చేసాడు? ఇంత పక్షపాతం చూపించేవాడు దేవుడెలా అవుతాడు? దేవుడి మనసులో తుఫాను రేగుతోంది. కళ్ళలోంచి నీళ్లు ధారగా కారుతున్నాయి. చేతులు మాత్రం మెడలో పూలదండను గట్టిగా పట్టుకునే వున్నాయి. దేవుడి మీద ఒళ్ళు మండిపోతోంది. తనకింత అన్యాయం చేసిన ఆ దేవుడిని అసలు తనెందుకు పూజించాలి?

దేవుడు చటుక్కున వెనక్కు తిరిగాడు వెళ్లిపోవటానికి. ఇంతలో ఎవరో వచ్చి గభాలున అతని మీద పడ్డారు. ఎవరో తోసినట్లు దేవుడు దభీమని ముందుకు పడ్డాడు. మెడలోని చేమంతులు నలిగాయి. దండని గట్టిగా పట్టుకుని కోపంగా లేచి వెనక్కు చూసాడు దేవుడు. ఎదురుగా ఒక చిన్న పిల్లవాడు కింద పడివున్నాడు. పాపం, అతనికి ఒక కాలు లేదు, కర్ర పట్టుకుని వున్నాడు. కోపంతో ఏదో అనబోయిన దేవుడు ఆ కుంటి అబ్బాయిని చూడగానే టక్కున ఆగిపోయాడు. "వెనకాల నుండి నన్నెవరో తోసారు. నా తప్పేమీ లేదు. నేను కావాలని పడలేదు" ఆ చిన్న పిల్లవాడు భయంతో, ఏడుపు గొంతుతో అన్నాడు. ఆ పసిముఖంలో రెపరెపలాడుతున్న భయం దేవుడి మనసుని సూటిగా తాకింది. వెంటనే "ఫరవాలేదు, ఇలా కూర్చో" అన్నాడు ఆ పిల్లవాడిని లేవనెత్తి పక్కకు తీసుకెళ్లి కూర్చోబెడుతూ.

"నువ్వొక్కడివే వచ్చావా? మీవాళ్లేరి?" అని అడిగాడు దేవుడు.

"మా అమ్మ, అయ్య ఇద్దరూ పనికెళ్లారు. నేనొక్కడినే వచ్చాను" అన్నాడు ఆ పిల్లవాడు.

"పనా? ఏం పని?" అడిగాడు దేవుడు.

"మా అయ్య రోడ్డు వేసే పని చేస్తాడు. మరి తను పనికెళ్లకపోతే మనందరం నడవటానికి రోడ్లు వుండవుగా! మరి మా అమ్మేమో మా గుడిసెల వెనకాల ఇళ్ళల్లోవారికి పని చేసి పెడుతుంది. మరి తన సాయం లేకపోతే వాళ్ళందరి ఇళ్లల్లో పని ఆగిపోతుంది. వాళ్ళందరూ బువ్వ కూడా తినలేరు" అన్నాడు ఆ పిల్లవాడు గర్వంగా.

"నీ పేరేమిటి?" అడిగాడు దేవుడు.

"వీరడు. మరి నీ పేరు?" అన్నాడు వీరడు.

"దేవుడు" అన్నాడు దేవుడు.

వీరడు విచిత్రంగా చూసాడు దేవుడి వైపు. "దేవుడా? అంటే నువ్వు దేవుడివా? ఏ దేవుడివి నువ్వు? నువ్వే దేవుడివైతే మరి ఇక్కడకు

*With Best Wishes from*

North America Telugu Society

NATS

ఉత్తర అమెరికా తెలుగు సంఘం

ఎందుకు వచ్చావు? అంజయ్యని చూడటానికి వచ్చావా?" అడిగాడు వీరడు అమాయకంగా.

"నేను దేవుడిని కాదు. నా పేరు దేవుడు" అన్నాడు దేవుడు. వీరడికి ఇంకా సరిగ్గా అర్థం కాలేదు.

"నువ్వు స్కూలుకి వెళ్తావా? ఎన్నో క్లాసు?" అడిగాడు దేవుడు వీరడిని.

" ఒకటో క్లాసు. నువ్వు?" అడిగాడు వీరడు.

"అయిదో క్లాసు" అన్నాడు దేవుడు.

వీరడు ఎందుకో బాగా నచ్చాడు దేవుడికి. వీరడి పక్కనే కూర్చున్నాడు. వాడి దృష్టి వీరడి కాలిమీద పడింది. వీరడు అది గమనించాడు. "చిన్నప్పుడు నాకేదో జబ్బు చేసిందట. ఈ కాలు మోకాలిదాకా తీసేయకపోతే నేను చచ్చిపోతాను అన్నారట. అందుకని ఈ కాలు ఇక్కడిదాకా తీసేసారు" అన్నాడు వీరడు మోకాలి వైపు చూసుకుంటూ.

వింటున్న దేవుడికి ఒక్కసారి ఒళ్ళు జలదరించినట్లయింది. మనసంతా కలచినట్లయింది.

"మా అయ్య చెప్పాడు. నాలాంటివాళ్ళకి పెద్ద పెద్ద చదువులు చదవటానికి సీట్లు తేలికగా దొరుకుతాయిట. అందుకే నేను కష్టపడి చదువుతా. పెద్ద డాక్టరునై, నాలాగా కాళ్ళు లేనివారికి ఫ్రీగా వైద్యం చేస్తాను. వాళ్ళు మళ్ళీ మాములుగా నడిచేట్టు చేస్తాను" కళ్ళల్లో వేయి ఆశలు తళుక్కుమంటుంటే అన్నాడు వీరడు.

వింటున్న దేవుడి కళ్ళు చెమర్చాయి. తన అవిటితనానికి బాధ కంటే తనలాంటి వాళ్లకి వైద్యం చేయాలన్న తపనే ఎక్కువగా వుంది వాడికి. తను అంగవైకల్యుడైనా సరే, ఇంకా ఎవ్వరూ కాళ్ళు,చేతులు లేకుండా వుండాలని వాడి కోరికట. తను అంత కష్టంలో వున్నా పరోపకారం గురించి ఆలోచిస్తున్నాడు. మరి తను? తను ఆ దేవుడు తనకిచ్చిన పెద్దవాటి గురించి మర్చిపోయి ఇవ్వని చిన్నవాటి గురించి అనుక్షణం ఆలోచించాడు. లేనివాటిని తలుచుకుని కలత చెందాడు. ఆ దేవుడు అవయవాలన్నీ సరిగ్గా ఇచ్చినా వాటి ద్వారా ఇతరులకి ఎలా సహాయం చెయ్యాలా అని ఆలోచించే బదులు చిన్నప్పటి నుండి తనకున్న పూలదండల కోరిక ఎలా, ఎప్పుడు తీరుతుందా అని ఆలోచించాడు. అయినా గొప్ప పనులు చేసి అందరి చేతా శభాష్ అనిపించుకుని వారి చేత దండలు వేయించుకోవాలి కానీ ఇలా బుట్టలోంచి ఎవరూ చూడకుండా దండలు తస్కరించి తనంతట తనే వేసుకోవటం సరికాదు. ఇలా ఆలోచించి దేవుడు చప్పున తన మెడలో వున్న చేమంతుల దండని తీసి వీరడి మెడలో వేసాడు. ముమ్మాటికీ వీరడు ఈ దండలు వేసుకోవటానికి పూర్తిగా అర్హుడు. తను కాదు, ఎంతమాత్రమూ కాదు.

ఏమాత్రం ఆశించని దేవుడి ఈ పనికి వీరడు ఒక్క నిముషం తెల్లబోయాడు. దేవుడు తన మెడలో పూలదండ ఎందుకు వేశాడో వాడికి అర్థం కాలేదు. "ఇదేంటి? నాకు దండెందుకు వేశావు?" కంగారుగా అడిగాడు దేవుడిని.

"ఎందుకంటే నువ్వు నాకు నచ్చావు. ఇవాళ్టి నుండి మనిద్దరం జట్టు. సరేనా? నువ్వు పెద్ద డాక్టరు అవ్వటానికి నేను కూడా సాయం చేస్తాను. నేను కూడా గొప్ప పనులు చేసి నాలాంటి అనాధలకు సేవ చేస్తాను" వీరడిని గట్టిగా కౌగలించుకుంటూ అన్నాడు దేవుడు.

భవిష్యత్తులో సాగబోయే వీరిద్దరి యాత్రని వూహించి కాబోలు, వీరడి మెడలో వున్న పూలదండలోని చేమంతులు తథాస్తు అన్నట్లు మనసారా మధురంగా నవ్వాయి.



***నోరి రాధిక , PhD***

*వృత్తి కంప్యూటర్ సాఫ్ట్ వేర్, ప్రవృత్తి రచన, గానం. ఈమె వ్రాసిన కథలు అమెరికాలోని తెలుగు యూనివర్సిటీలలో భాషా బోధనలో వాడుతున్నారు, ఈమె కథల మీద Ph. D. సంపాదించినవారున్నారు. ఈమె మంచి గాయని కూడా. A I R Hyderabad లో పని చేసేవారు. స్వయంగా పాడటమే కాకుండా చాలా పాటల, పద్యాల పోటీలలో judge గా చేసారు. 2021 అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా 20 మంది గాయనీమణులు పాడిన వంద పాటలు పాడి ఒక record సృష్టించారు. Florida AM University, Florida State University లలో adjunct professor గా పని చేసారు.*

# మల్లెపూదండకు మంగళారతులు

జొన్నలగడ్డ రామలక్ష్మి

మల్లెపూదండకు తావివ్వనీక
బారెడు జడ పోయి బాబ్డ్ హెయిరు

కుంకుమ రాగాల పరిశోభనము లేక
బోసిపోయినదహా నదరైన నుదురు

గులాబి పూతల విలువల్ని దాచి
క్రీము పూతల మరుగున బుగ్గ మెరుపు

దొండపండున వెలయు చిరు దరహాసము
సన్నబోవగ వెలసె లిప్స్టిక్కు మోవి

సొగసుకే సొగసైన కట్టు పక్కనపెట్టి
జీన్సు టాపుల నడుమ నలుగు తనువు

దేశభాషలందు లెస్సని లెస్ చేయ
పలు భాషలను కలిపి పలుకు పలుకు

గానమాధురికి తేనె చిలుకులనడ్డు
అపస్వర ఆర్తనాదముల వికట గీతి

మంగళారతులకై ఎదురు చూపులు చూడ
మనుగడకు దూరమౌ మంగళం పాట

ఎవరామె ఎవరామె అని ఎందరడిగినా
నాకు మాత్రము ఆమె మన తెలుగు భాష!

*With Best Wishes from*

# రెప్ప దాటని కన్నీళ్లు

**అప్సర వలీషా**

పగలూ రాత్రి తేడా తెలియని కష్ట జీవులు
అనురాగం ఆప్యాయత లకు ఆమడ దూరాలు....

సూర్య చంద్రుల మయూఖ
కౌముదులను  ఆస్వాదన
కరువైన నిస్సహాయులు ....

కుహూ కుహూ కమ్మని కోయిల రాగాలాపనలు లేని నిస్సత్తువ జీవితాలు....

పల్లె ప్రకృతి దృశ్యాల కెప్పుడూ పరగడుపులు
పండుగలకు పబ్బాలకు పరుగున రాలేని నిరాశా పరులు....

ప్రతి పనులకు ముఖ పుస్తకాలే వారధులు
ప్రవాసాంధ్రుల పాట్లు రెప్ప దాటని కన్నీళ్లు ....

కొదవ లేని జీతాలు
గంతకు తగ్గ బొంత జమా ఖర్చులు...

మాతృమూర్తుల లాలింపు లేని ఖాళీ ఉయ్యాలలు
ప్రవాసాంధ్రుల పాట్లు విధిరాత చేతిలో ఉలి పోట్లు ....!!

*With Best Wishes from*


Fall Family Fun
Place
Burke's Park
Washington Road
Sayreville, NJ
Date
Saturday, October 9, 2021
12-4 PM
పచ్చని ప్రకృతి ప్రాంగణంలో,
పసందైన వనభోజనాలకు
మీకిదే మా ఆహ్వానం -
మీరాక మాకెంతో సంతోషం
FOOD
MUSIC
FUN
FUN
FILLED
FITNESS
Admission FREE
Registration MUST
హుషారుగా ఆడుకుందాం
శ్రావ్యంగా పాడుకుందాం
ఆనందం ఆహ్లాదం పంచుకుందాం
by HARINI POTLURI
Certified Zumba
and Bollywood Fitness
Instructor
All should follow
CDC guidelines

# హిమవన్నగం

## యాళ్ళ రాజేష్

"కొంచెం ఆలోచించు తేజా!" అనునయంగా చెప్పింది అతని వదిన అరుణ.

"అవును తేజా... ఒక్కసారిగా ఆ అమ్మాయి ఆశలపై నీళ్లు చల్లినట్టు చేయడం బావుండదేమోరా ఆలోచించు!" చెప్పాడు తేజ అన్నయ్య ప్రదీప్.

వాళ్లిద్దరి మాటలూ రుచించనట్టుగా ముఖం పెట్టాడు తేజ.

తల అడ్డంగా ఆడిస్తూ "మీరు ఎంత నచ్చచెప్పినా దీప్తిని బైటకు పంపటం నాకిష్టం లేదు వదినా! నాకూ కొన్ని ఆశలుంటాయి కదా... మీ మాటను వినటంలేదని అనుకోవద్దు అన్నయ్యా!"

"సరే నీకిష్టం లేదని దీప్తికి నచ్చచెపుతాంలే. కానీ తను ఇంకా చదువుకోవడం భవిష్యత్తులో మీ ఇద్దరికీ ఉపయోగమే అవుతుంది కానీ వృథా మాత్రం అవదు." అరుణ చెప్పింది.

అవునన్నట్టుగా తలాడించాడు ప్రదీప్.

మౌనం వహించాడు తేజ. అతను తమ మాటనిక వినడని అర్థమైంది ప్రదీప్, అరుణలకు.

"నేను బైటకు వెళ్లొస్తానన్నయ్యా! కొంచెం పనుంది." అంటూ ఇంక మాట్లాడాల్సిందేమీ లేదన్నట్టుగా బైటకు నడిచాడు తేజ.

తేజ పెళ్లై అప్పటికి ఆరునెలలే కావస్తోంది. దాదాపు నాలుగేళ్ల తల్లిదండ్రులు చనిపోవడంతో ప్రదీప్, అరుణలే అతని బాధ్యత తీసుకున్నారు, రెండేళ్ల క్రితం.

కేంద్ర ప్రభుత్వాధికారిగా ఉద్యోగం తెచ్చుకున్నాడు తేజ. అమ్మానాన్నలు లేని లోటును తీరుస్తూ తేజను చూసుకునే వాళ్లిద్దరే అతని పెళ్లిని కూడా ఎంతో ఘనంగా జరిపించారు.

ఆషాఢం కావడంతో దీప్తి పుట్టింట్లో ఉంది. దీప్తి తండ్రి మోహనరావు ఫోన్ చేసి దీప్తికి బీయెడ్ చేయిద్దామని ఉందని, బీయెడ్ చేస్తే ఎక్కడో చోట ఉపాధ్యాయినిగా పని చేసేందుకు తనకు అవకాశాలు ఉంటాయని ప్రదీప్‌ని అనుమతి అడిగారు.

ఉద్యోగంలో ప్రగతిని సాధించేకొద్దీ తనకు బాధ్యతలతో పాటు బదిలీలు కూడా ఉంటాయని, జీవితభాగస్వామి ఇంట్లో ఉంటేనే అన్ని బాధ్యతలూ సక్రమంగా నెరవేరతాయని తేజ అభిప్రాయం. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకూ ఆ ఇంట్లో వాళ్ల ముగ్గురి మధ్యా సాగుతున్న చర్చలకు ముగింపు ఆ విధంగా రావడంతో మోహనరావుకి ఆ విషయం ఎలా చెప్పాలా అనీ ఆ విషయం తెలిసి దీప్తి ఎంత బాధ పడుతుందో అని ప్రదీప్, అరుణల మథన!

"అన్నీ బాగానే ఉన్నాయి కానీ వీడికి ఏదైనా మొండిపట్టు పట్టాడంటే అంతే ఇంకంతే!" బాధగా చెప్పాడు ప్రదీప్.

"అవును. తనూ పెద్దవాడయ్యాడు కదా. పిల్లలకు చెప్పినట్టు చెప్పి ఒప్పించలేం. ఐనా ఇంతసేపూ అదే చేశాం కూడా!" నిస్పృహగా నవ్వింది అరుణ.

కాసేపు రాజ్యమేలిన వాళ్ల మౌనాన్ని ఛేదిస్తూ అరుణ చరవాణి మ్రోగింది.

"దీప్తి చేస్తోంది..." అని చెప్పి స్పీకర్ ఆన్ చేసింది "హాయ్ దీప్తీ చెప్పరా ఎలా ఉన్నావురా?!"

"హాయ్ అక్కా బావున్నాను. బావగారు బావున్నారా?!"

"బావున్నాంరా. నువ్వెప్పుడొస్తావా అని రోజులు లెక్కపెడుతున్నాం." నవ్వింది అరుణ.

"అలాగే అక్కా... ఇంకా పన్నెండు రోజులున్నాయి!"

"అవునురా దీప్తీ... బావున్నావా?!" ఆప్యాయంగా అడిగాడు ప్రదీప్.

"బావున్నా బావగారూ... ఇప్పుడే తేజ ఫోన్ చేశాడు." దీప్తి మాటలు చెవులలో బాంబుల్లా పేలాయి వాళ్లిద్దరికీ.

ఒకరినొకరు చూసుకుంటూ నోటమాట లేకుండా ఉండిపోయారు ప్రదీప్, అరుణలు.

"ఇట్సోకే బావగారూ, అక్కా మీరేమీ బాధపడకండి. నేను బాగానే ఉన్నాను." వాళ్లిద్దరినీ ప్రత్యక్షంగా చూసినట్టుగానే చెప్పింది దీప్తి.

"నువ్వేమీ బాధపడకమ్మా మేం మరోసారి వాడిని ఒప్పించే ప్రయత్నం చేస్తాం." చెప్పాడు ప్రదీప్.

"అవునురా దీప్తీ. ఈసారెలాగైనా తేజ ఒప్పుకునేలా చేస్తాం." అరుణ చెప్పింది.

"అయ్యో... మరీ అంత బలవంతంగా చెప్పజూసినా ఒప్పుకునే రకం కాదు కదా మన మొండిఘటం. ఫర్వాలేదు. నా గురించి మీరు ఇబ్బంది పడకండి అక్కా, బావగారూ!" కాల్ ముగించింది దీప్తి.

విచారంగా ఒకరినొకరు చూస్తూండిపోయారు అరుణ, ప్రదీప్.

★★★

"నా నిర్ణయం నిన్ను బాధపెట్టి ఉండొచ్చు. మరోలా అనుకోకు." దీప్తిని దగ్గరకు తీసుకుని చెప్పాడు తేజ.

"ఫరవాలేదు తేజా... ఎన్నిసార్లు చెబుతావ్?! " నవ్వింది దీప్తి.

ఆషాఢమాసం ముగిసి ఆరోజే ఆ ఇంట్లో అడుగుపెట్టింది దీప్తి.

"నీకు బాధగా లేదా?!" అడిగాడు తేజ.

"కొంచెం అనిపించింది. అమ్మాయిలంటే గృహిణిగా ఉంటూ ఇంట్లో పనులన్నీ చక్కబెడుతూ, పిల్లలను చక్కగా చూసుకుంటూ, ఇంటిల్లిపాదికీ అన్నపానాదులు సమయానికి అమరుస్తూ, భర్తను అన్నివిధాలుగానూ బాగా చూసుకుంటూ ఉండాలి అంతే కదా!"

సంతృప్తిగా ఆమె వైపు చూస్తూ ఔనన్నట్టుగా తలూపాడు తేజ.

"ఉద్యోగం మాత్రం చేయడానికి వీల్లేదు. అంతే కదా?!" ఆమె స్వరంలో తీవ్రత బదులుగా మృదుత్వం, ముఖంలో కోపానికి బదులుగా నవ్వు ఒకింత ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి తేజకు.

"అలాగని కాదు దీప్తీ... నాకు ప్రమోషన్ వస్తే ఎక్కడికైనా వేసే అవకాశం ఉంది. అలాంటపుడు నువ్వు ఉద్యోగరీత్యా నాతో పాటు రాలేకపోతే నిన్ను వదిలి ఉండటం నా వల్ల కాదు. ఉద్యోగం పేరుతో మనం విడిపోవడం అన్యాయం కదా!" ఉద్వేగంతో చెప్పాడు తేజ.

"ఊ." సాలోచనగా అంది దీప్తి.

"వదినను చూడు. ఎంత బాగా ఇల్లాలిగా తన విధులను నిర్వహిస్తుందో! అన్నయ్యను బాగా చూసుకుంటుంది. తనతో పాటు నన్ను కూడా! ఇదంతా తను గృహిణిగా ఉండిపోవడం వల్లనే కదా!" చెప్పాడు తేజ.

"సీతమ్మ వారిని లక్ష్మణుడు ఎంత ఆరాధించేవాడో నాకు ప్రత్యక్షంగా ఇప్పుడిప్పుడే అర్ధవుతోంది." నవ్వింది దీప్తి.

★★★

మరో రెండేళ్లకు తేజకు పదోన్నతిపై నాగపూర్ కి బదిలీ అయింది. అన్నావదినలకు దూరంగా వెళ్లడం ఇష్టం లేకపోయినా ఉద్యోగంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలన్న లక్ష్యం కారణంగా అక్కడకు కాపురాన్ని మార్చక తప్పలేదు తేజకు.

హాయిగా రోజులు గడుస్తోండగా ఓ సాయంత్రం నీరసంగా అడుగులు వేసుకుంటూ ఇంట్లో అడుగుపెట్టాడు తేజ.

అతని వాలకాన్ని చూసి ఆందోళనగా అడిగింది దీప్తి. "ఏమైంది తేజా అంత దిగులుగా ఉన్నావు?!"

"ఆఫీసులో ఏవో అవకతవకలు జరిగాయి దీప్తీ!" బాధగా చెప్పాడు తేజ.

"అయ్యో. అవే సర్దుకుంటాయిలే బాధపడకు. కాఫీ కలిపి తేనా?!" లేవబోయింది దీప్తి.

"ఊహూ ఏం వద్దు... కూర్చో! అవతకతవకలంటే అవినీతికి పాల్పడ్డానని నాపై కూడా ఆరోపణలు దీప్తీ!" వివర్ణమైన ముఖంతో చెప్పాడు తేజ.

"ఓహ్. నీ మీదా?! అయ్యయ్యో!" బాధగా అంది దీప్తి.

"అన్నయ్యకు ఫోన్ చేసి విషయం చెప్పాలి దీప్తీ! ఆడిటర్స్ గట్టిగా పట్టుబట్టడంతో నా నిర్దోషిత్వం నిరూపితం అయ్యేవరకూ నన్ను సస్పెండ్ చేశారు!" తేజ కనులు జలమయమయ్యాయి.

"ఓహ్ మై గాడ్! తప్పకుంతా దీనినుంచి బైట పడతావు. నువ్వేమీ తప్పు చేయలేదని నాకు తెలుసు. నీకెందుకు భయం?!"

"ఉద్యోగం పోతుందనే భయం లేదు దీప్తీ! కానీ విచారణకు



ఎన్నాళ్లు టైం పడుతుందో చెప్పలేం. ఈలోగా సగం జీతమే వస్తుంది. మనం ఫ్లాట్ కొనుక్కుని ఏడాది కూడా అవలేదు. సేవింగ్స్ అంతా దానికే పెట్టేశాను. బ్యాంక్ అప్పు వాయిదాలు కట్టాలి. ఊరు కాని ఈ ఊళ్లో ఇంటద్దెతో సహా అన్నీ ఎక్కువే! అందుకే అన్నయ్యను డబ్బు కొంచెం సర్దమంటాను." దిగాలుగా చెప్పాడు తేజ.

"అక్కకు పాప పుట్టి ఇంకా ఆరునెలలు కూడా పూర్తి కాలేదు. పైగా వాళ్లూ మనతో పాటే కదా మన పక్కనే ఫ్లాట్ కొనుక్కున్నారు! వాళ్ల దగ్గర మాత్రం డబ్బులెలా ఉంటాయి చెప్పు?!" అడిగింది దీప్తి.

"నిజమేరా నాకసలు తోచనేలేదు! ఇప్పుడెలా?! పోనీ మా కొలీగ్స్ ఎవరినైనా అప్పు అడుగుతాను." గాభరాగా అన్నాడు తేజ.

"వాళ్ల కష్టాలు వాళ్లకుంటాయి తేజా! అయినా సస్పెండ్ అయిన కొలీగ్‌కి అంత సులువుగా అప్పివ్వరు!"

దీప్తి మాటలకు తేజ ముఖం చిన్నబోయింది. "మరేం చేద్దాం దీప్తీ... నాకేం పాలు పోవడంలేదు!" బాధగా అన్నాడు తేజ.

"కంగారు పడిపోకు. నీకు తోడుగా నేనున్నానుగా?!" నవ్వింది.

"నువ్వు మాత్రం ఏంచేయగలవు? ఇదంతా నా ఖర్మ!" నెత్తి కొట్టుకున్నాడు తేజ.

"మరేం ఫర్వాలేదు. నీకు సగం మాత్రమే వచ్చే జీతమంతా అప్పు కట్టడానికి పోయినా మన ఇల్లు గడుస్తుంది!" అదే చెరగని నవ్వు దీప్తి ముఖంలో.

"ఎక్కడినుంచి తేగలం దీప్తీ?!" అయోమయంగా అడిగాడు తేజ.

"నేను సంపాదిస్తున్నా కదా?!"

"నువ్వా?!!" నమ్మలేనట్టుగా చూశాడు తేజ.

"అవును తేజా. వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నా. నువ్వు బీయెడ్ చదవడానికి బైటకు వెళ్లొద్దని ఎప్పుడైతే చెప్పావో అప్పుడే ఆన్లైన్ కోర్సులు ఇంట్లోనే ఉండి నేర్చుకున్నా. అవి పూర్తయ్యాక సంపాదించడం మొదలుపెట్టాను." చెప్పింది దీప్తి.

"నిజమే?!" ఆశ్చర్యంగా అడిగాడు తేజ.

"అవును తేజా! కొత్తలో కొంచెం తక్కువ వచ్చినా క్రమేపీ బాగానే ఉంది సంపాదన. ఇప్పుడు మన ఇల్లు గడవడానికి సరిపడానే వస్తాయిలే!" ధైర్యం చెప్పింది తేజకు దీప్తి.

తేజ ముఖంలో ప్రశాంతత చోటు చేసుకుంది.

"వెరీ గుడ్ దీప్తీ నువ్వు సామాన్యురాలివి కావు." మెచ్చుకోలుగా అన్నాడు తేజ.

"ఇప్పుడు అక్క కూడా ఆన్లైన్లో పని చేస్తోంది తెలుసా?!" నవ్వుతూ అడిగింది దీప్తి.

ఆశ్చర్యంగా ఆమె వైపు చూశాడు తేజ.

"అవును. నేనే సలహా ఇచ్చి తనను గైడ్ చేశాను. హాయిగా చేసుకుంటోంది. పాప పుట్టాక కొంచెం రెస్ట్ తీసుకుందనుకో!" నవ్వింది దీప్తి. ఆ నవ్వులో హిమవన్నగమంత ఆత్మవిశ్వాసం కనిపించింది తేజకు!

★★★

*With Best Wishes from*

Balaji Flowers Usa

GENOMIC DIAGNOSTICS NA
FDA EUA authorized COVID-19 Diagnostic Test Kits.
(973) 801-5800 www.GenomicsNA.com

# 2021 క్రీడల పోటీలు












# 2021 క్రీడల పోటీలు








# 2021 వేసవి వన భోజనాలు







# నేనున్నానని

## P.L.N. మంగారత్నం

కాలింగు బెల్లు మ్రోగితే తలుపు తీసింది కాళింది.

ఎదురుగా అన్నయ్య విశ్వపతీ, అతని కొడుకు 'లోకేశం' కనిపించారు.

విశ్వపతి చేతిలో పెద్ద బేగ్గూ, వెనుకనే లోకేశం ఎన్నో లంకణాలు చేసినవాడిలా, ముప్పై ఏళ్లకే .. మరో పదేళ్ళ వయసు పైబడినవాడిలా నీరసంగా.

వాళ్ళని అలా చూసేసరికి నోటమాట రాలేదు కాళిందికి.

'అన్నయ్య అన్నంత పనీ, చేసాడన్న మాట. బేగ్గుతో సహా వచ్చేసాడు. తనే బాధల్లో ఉంటే, వచ్చి ఇక్కడే మకాం వేయదలుచుకున్నాడన్న మాట' వాళ్ళ వైపు ఆశ్చర్యంగా చూస్తూ ప్రక్కకు తొలిగింది.

కాళింది వెనకాలే, ఎడమ మోకాలి మీద చెయ్యి, ఆనించుకుంటూ .. కుంటు కుంటూ వచ్చి, గుమ్మంలో నుంచి తొంగి చూసింది సీత .. ఈ మిట్ట మధ్యాహ్నం వచ్చింది ఎవరా? అన్నట్లు.

కాళిందికి .. ఆమె ఆడపడుచు వరస.

వరుస అయినా, కాకపోయినా .. ఎవరి ఇంటికైనా వచ్చిందంటే, చాలు పని అంతా మీద వేసుకుంటుంది. నడవలేకపోయినా .. అది తన ఇల్లే అన్నంతగా చక్కబెడుతుంది. అందుకే భర్త వదిలేసిన సీతకి, బంధువుల అందరి ఇంటి ద్వారాలూ తెరిచే ఉంటాయి.

పెళ్ళయిన కొద్ది కాలానికే, 'కాలు సొట్ట' అని, పుట్టింటిలో వదిలేసి, వెళ్ళిపోయిన భర్త మరో పెళ్ళి చేసుకున్నా ఏం చెయ్యలేకపోయింది. కాస్త, చదువుకున్న పెద్దలు ఊరుకోకుండా కోర్టులో కేసు వెయ్యడంతో, ఉద్యోగస్తుడు కాబట్టి, అప్పటినుంచీ కొద్దిగా 'మనోవర్తి' వస్తుంది.

దానితో .. కొడుకుని పెట్టుకుని అక్కడా .. అక్కడా ఉంటూ ..

పెంచి పెద్దచేసి, వేదం నేర్పించినందుకు అన్నవరం దేవస్థానంలో పురోహితుడుగా కుదురుకున్నాడు. సంపాదనాపరుడు కావడంతో, పెళ్ళి కూడా చేసింది.

కొత్త జంట మధ్య తనెందుకన్నట్లు .. ప్రస్తుతం రిటైరు అయ్యి, రోడ్డు ఎక్సిడెంటులో కొడుకుని పోగొట్టుకున్న కాళింది ఇంటికి వచ్చి ఉంటుంది.

"మొన్న అన్నాను కదా! ఇంటి ఓనరు పోరు భరించలేక పోతున్నానని. వీడికి బాగాలేదు అని తెలిసినప్పటి నుంచీ ఇల్లు ఖాళీ చెయ్యమంటున్నాడని. వీడి ట్రీట్మెంట్ పూర్తి అయ్యేంత వరకూ, కొన్నాళ్ళ పాటు ఇక్కడే ఉండాలని వచ్చాం" ఉపోద్ఘాతం లేకుండానే చెప్పాడు విశ్వపతి లోపలి వస్తూ. తండ్రిని అనుసరించాడు లోకేశం.

"స్వంత ఇల్లు అమ్మేసుకుంటే .. అంతే మరి. చెబితే, విన్నావు కాదు" అంది కోపంగా.

"ఏం చెయ్యాలి? వీడికి చదువు అబ్బక పోయినా .. త్రాగుడు అలవాటు అబ్బిపోయింది. పెళ్ళి చేస్తే .. అన్నా మారుతాడేమో అనుకుంటే, వీడి వాలకం చూసి ఎవ్వరూ, పిల్లనీ ఇవ్వలేదు. చివరికి ఆ అలవాట్ల వల్లే 'లివరు' పాడై ప్రాణం మీదికి తెచ్చుకున్నాడు. ఉన్న గూడుని, అమ్ముకున్నది .. వీడినైనా బాగు చేయించు కోవాలని. పోయినోళ్ళు అందరూ అదృష్టవంతులు. అందుకే, మీ వదిన తొందరగా దారి చూసుకుంది. నేను ఒక్కడినీ .. వీడిని చూడలేక పోతున్నా. ఆడదిక్కులేని సంసారం అయిపోవడంతో .. ఆ ఇంటి ఓనరు గాడికి చులకన అయిపోయాను" అంటూ అక్కడే ఉన్న వాలుకుర్చీలో జారబడుతూ విసుగు చెందాడు విశ్వపతి.

వచ్చిన వాళ్ళకు మంచినీళ్ళు అందిస్తూ " మందులు వాడుతున్నవా? లోకేశం బాబు " పలకరింపుగా అడిగింది సీత.

"వేసుకుంటున్నా, పిన్నీ" చెప్పాడు లోకేశం లోగొంతుకతో, ఎంతో కష్టం మీద వచ్చింది ఆ మాటైనా.

అన్నగారి రాక ఎంత మాత్రమూ ఇష్టం లేని దానిలానే మౌనం వహించింది కాళింది.

ఆ పూటకు వంట ఏర్పాట్లలో పడింది సీత.

★★★

ఇక్కడికి వచ్చిన తరువాత వంట పనీ, ఇంటి పనీ తప్పింది విశ్వపతికి.

కాస్త తెరిపిన పడ్డాడు. తద్దినం బ్రాహ్మడు కావడంతో ఉదయన్నే వెళ్లి తన పని చూసుకుని వస్తాడు. అదీ ఒకరి దగ్గర జీతానికే.

అక్కడికి వెళ్ళొచ్చిన తరువాత .. కొడుకుని ఆసుపత్రి చుట్టూ తిప్పడమే పనిగా పెట్టుకున్నాడు. మొదట్లో ప్రైవేటు ఆసుపతులలోనే చూపించాడు. ఉన్న డబ్బులు ఖర్చు అయ్యాయేగాని ఫలితం కనిపించలేదు. రేపు ఏం జరుగుతుందోనన్న ఆందోళన.

ఇంకా చెప్పాలంటే కాళింది కూడా స్థిమితంగా లేదు.

ఆమెకు ముగ్గురు పిల్లలు.

ఇద్దరు అబ్బాయిలూ, ఓ కూతురు. పెద్దవాడు ' శివ గోపాల్ ' హైదరాబాదులో ఉద్యోగంలో ఉంటే, కూతురు 'శ్రావణి ' పెళ్ళయి భర్తతో ఏలూరులో ఉంటుంది. ఇక చిన్నవాడు 'భాగీరథ' ఇంజనీరింగు చదువుతూ .. తన దగ్గరే ఉన్నాడు.

రెండు నెలల క్రిందట ..

భాగీరథ .. ఓ సాయంత్రం పూట సైకిలు వేసుకుని వెళుతూ. 'భానుగుడి' సెంటరులో ఎదురుగా వచ్చే ఆర్.టీ.సీ బస్సును తప్పించుకోలేక పోవడంతో, దాని క్రింద పడి ప్రాణాలు కోల్పోయాడు.

ఆ షాక్ని తట్టుకుని కోలుకోవడానికి చాలా రోజులే పట్టింది.

పోయిన కొడుకు ఎలాగూ తిరిగి రాకపోయినా .. నష్టపరిహారం కోసం తిరుగుతుంది.

ఎవరి కష్టాన్ని ఎవరు తీర్చగలరు?

ఆ ఆర్. టీ. సీ డిపోకి వెళ్ళాలంటే, కొడుకు పోయిన భానుగుడి సెంటరు మీదుగానే దారి. అక్కడికి వచ్చేసరికి మనసు పాడవుతుంది. సైకిలుతో పాటు, కొడుకు రక్తపు మడుగులో పడి ఉన్నట్లే కనిపించిపిస్తుంది ఈరోజుకీ. తెలియకుండానే కళ్ళ నీళ్ళు వస్తాయి.

అందుకే, అది 'దగ్గర దారే' అయినా, అటు వెళ్ళకుండా .. ఆటో తీసుకుని వెనుక వీధి వైపునుండి వెళ్లి వస్తుంది. అలా అయితే, రానూ, పోనూ అదనంగా మరో పది రూపాయల చార్జి ఎక్కువ. అయినా సరే! అలాగే వెళ్ళాలని నిర్ణయించుకుంది.

ఇంతలో అన్నగారి రంగప్రవేశం.

మరో పది రోజులు గడిచేసరికి ..

విశ్వపతి మొత్తం సామాన్లతో వచ్చేసాడు ' ఏమంటే? ఇల్లు ఖాళీ చేసేసానన్నా'డు.

ఏమీ అనలేని పరిస్తితి, తోడబుట్టిన అన్నగారు. వచ్చి తన పంచనచేరాడు, తనది స్వంత ఇల్లని. అదే నచ్చలేదు తనకి.

తనైనా చేసి పెట్టాలి కదా! ఈ వయసులో ఎంతకని చేస్తుంది? ఇన్నాళ్ళూ ఉద్యోగం పేరుతో కష్టపడింది. ఎప్పుడూ ఏదో కష్టమేనా!

ఉన్న డబ్బులు ఖర్చు అయిపోవడంతో, కొడుకు బాధను చూడలేక .. చివరికి సర్కారు దావఖానలో జాయిను చేసాడు కొడుకుని .. విశ్వపతి.

అక్కడా ఎన్నో రోజులు లేడు .. వారం తిరిగేసరికి చనిపోయాడు.

ఆరోజు ఏడుస్తూ వచ్చాడు విశ్వపతి ఇంటికి " నా కొడుకు గవర్నమెంటు ఆసుపత్రిలో చనిపోయాడు గంట క్రితం. మార్చురీలో ఉంచారు. వాడి 'బాడీ' ని బయటకు తేవాలంటే డబ్బు కావాలి" అంటూ.

ఆ మాటకి ఎవ్వరూ ఆశ్చర్య పోలేదు. అయ్యో! అనలేదు.

అనుకున్న ఫలితమే.

"ఎంత కావాలి? అయినా ఇంట్లో డబ్బులెక్కడి నుంచి వచ్చాయి. నెలాఖరు రోజులు" విసుక్కుంది కాళింది.

ఆ మాటకి మరింతగా ఏడ్చాడు విశ్వపతి. పొగిలి పొగిలి ఏడ్చాడు "ఆ మార్చురీ వాడికి అయిదు వందలైనా ఇవ్వందే. నా కొడుకు 'శవం' బయటకు రాదు" అంటూ.

ఇల్లంతా వెదికింది. తన పెన్షనైనా నామ మాత్రమే. భర్త చనిపోతే, వచ్చిన ఉద్యోగం. ఎప్పుడూ హెడ్ క్వార్టర్కి దూరంగానే ఉండాల్సి వచ్చింది. అందుకని ఇంకో అయిదేళ్ళ సర్వీసు ఉండగానే 'వాలెంటరీ' తీసేసుకుంది 'ఎందుకొచ్చిన ఉద్యోగం?' అంటూ.

మినిమం సర్వీసూ .. మినిమం పెన్షనూ.

ఇల్లంతా వెతికితే అంతా కలిపి .. మూడువందల వరకూ వచ్చాయి. మిగిలిన రెండు వందలూ సీత వేసింది.

విశ్వపతి ఇప్పుడు ఒంటరివాడు.

కట్టుకున్న భార్యా లేదు. కన్నకొడుకూ లేడు. పెళ్ళయిన కూతురు ఉన్నా, వెళ్లి అక్కడ ఉండలేడు. అందుకే తన సామాన్లతో పాటు తనూ, చెల్లెలి ఇంట్లోనే ఉండిపోయాడు.

ఇక తన అవసరం లేదనీ ..

ఉండి కాళిందికి ఆర్ధిక భారం కాకూడదని "వస్తాను .. వదినా. అవసరం అనుకుంటే ఫోన్ చెయ్యి" అంటూ కొడుకు దగ్గరకే వెళ్ళిపోయింది సీత.

★★★

ఆరు నెలలు తిరిగితే గాని .. ఆర్.టీ.సీ వాళ్ళ నుంచి నష్టపరిహారం వచ్చింది కాదు.

దాన్ని అందుకున్న తరువాత ..

చెల్లి మాట్లాడిన మాటలకు విస్తు పోయాడు విశ్వపతి.

"సెంటిమెంటే అనుకో, నాకిక్కడ ,ఈ ఇంట్లో ఉండాలని లేదు. ఇంటినుంచి బయటకు ఎక్కడికి వెళ్ళాలన్నా .. ఆ 'భానుగుడి' సెంటరు మీదుగానే వెళ్ళాలి. అటు వైపు వెళ్ళాలంటేనే భయంగా ఉంది. అస్తమానం నా కొడుకు చనిపోయిన దృశ్యమే కనిపిస్తుంది. అందుకే, ఈ ఇల్లు అమ్మేసి, వేరెక్కడైనా ఉందాం అనుకుంటున్నాను".

"నేనొకడ్ని అమ్ముకున్నాను చాలదా? డబ్బూ, మిగల్లేదు కొడుకూ దక్కలేదు"

" అయినా సరే! నాకు ఈ ఇంట్లో ఉండడం ఇష్టం లేదు. ఊరేం గొడ్డు పోలేదు. కావలసినన్ని ఇళ్ళు"

"ఈ ఫ్లాటు డబ్బులూ, అదీ కలిపితే, వేరెక్కడైనా కొనుక్కోవచ్చునేమో" సూచించాడు విశ్వపతి.

" ఏమో! అది ఆలోచించాలి. ఇంకా ఈ వయస్సులో కొత్తది కొనుక్కోవాలా? ఏ అద్దె ఇంటిలోనో గడిపేస్తే జీవితం గడవదా! అనిపిస్తుంది. నా తరువాతా, హైదరాబాదులో ఉండే పెద్దవాడికి ఈ ఇల్లు అవసరంలేదు. కూతురూ అంతే, ఏలూరులో ఉంటుంది. నేనా ఆ దారెమ్మట నడవను. అందుకే, అదేదో 'నేనే' అమ్మేసుకుంటే .. మా ఆయన కష్టార్జితం నేనే అనుభవించి నట్లవుతుంది" చెప్పింది.

'మా' అనే మాటను వత్తిపలుకుతూ .. నువ్వు బయట వాడివే అన్న అర్ధం వచ్చేలా.

ఇక మాటలు మిగల్లేదు విశ్వపతికి.

★★★

కొనడం అంటే కష్టం గానీ, అమ్మడం ఎంతసేపు. డబ్బులు

చేతులు మారాయి. స్వంతం అనుకున్నది పరాయిదయ్యింది.

అద్దె ఇల్లు చూసుకోగానే ..

ఏలూరు నుంచి కూతురు ‘ శ్రావణి’ వచ్చి, వాళ్ళిద్దరికీ అవసరం అయిన వస్తువులు ఉంచి, మిగిలినవి అయినవాళ్ళకు పంచేసింది. ఇంకా అక్కరలేనివి .. పాత సామాన్లకి ఇచ్చేసింది.

రెండు మంచాలూ, ఓ దివాను, టి.వీ, ఫ్రిజ్జు, నాలుగు కుర్చీలతో .. కొన్ని వంట సామాన్లతో శ్రావణి ఉండగానే, రామారావుపేటలోని అద్దెఇంటికి మారిపోయారు అన్నాచెల్లెళ్ళు ఇద్దరూ.

ఎందుకో భంధనాలు అన్నీ తెంచుకుని స్వేచా విహంగంలా మారింది కాళింది మనసు.

ఇక తన ఆ భానుగుడి వైపు ఎప్పుడూ వెళ్ళదు అనుకునేలా.

వెళ్ళే ముందు తల్లితో అంది శ్రావణి.

“ మీ అల్లుడుగారు, మా ఇంటిని ఆనుకుని ఉన్న స్థలాన్నే కొనాలని అనుకుంటున్నారు. ఇల్లు ఇరుకుగా ఉండడంతో, అదికూడా కలిసి వస్తే కాస్త విశాలంగా కట్టుకోవచ్చని ఆలోచన” అని.

అంతే.. ‘మూడు లక్షలు’ తీసి, కూతుర్ని తీసికెళ్ళడానికి వచ్చిన .. అల్లుడి చేతిలో పెట్టింది కాళింది.

అన్నీ నిమిత్తమాత్రంగా చూస్తున్నాడు విశ్వపతి.

కాళిందికి .. షేర్ల బిజినెస్ చేసే అలవాటుంది. ఇంకా ‘బిట్ కాయిన్’, చైన్ గ్రూపింగ్ కూడా పరిచయమే. అస్తమానం సెల్ ఫోను పట్టుకుని వదలదు. డబ్బులు ఏం కలిసివచ్చాయో! తెలీదు గానీ .. అవి ఎప్పుడూ నష్టాల బాటలోనే నడిచాయి.

అలా తెలియకుండా చాలా డబ్బులే పోగొట్టుకుంది.

ఇప్పుడు ఇల్లు అమ్మిన డబ్బు కూడా చాలా వరకూ అందులోనే పెట్టింది. దిగాలే, గాని అది ఒక వ్యసనం.

విశ్వపతి జీతం డబ్బులు ‘ఇంటి అద్దె’ కు పెడితే, మిగిలిన ఖర్చు అంతా కాళిందిది.

అవసరానికి కొడుకు శివగోపాలూ డబ్బు పంపుతూనే ఉన్నాడు.

అసలు .. చిన్నవాడు భగీరధ ‘పోయిన’ప్పుడే ..

ఒంటరిగా ఉన్న ఆమెని, కొడుకు హైదరాబాదు తీసుకు వెళ్ళిపోతాడని బంధువులు అందరూ అనుకున్నారు. కానీ, అలా జరగలేదు. కొడుకు అసలు ఇంటికి రమ్మని ‘అననే’ లేదు.

పదవ రోజు తమ్ముడి దినకార్యాల తరువాత వెళ్ళిపోతూ “ సీత అత్తని తోడు ఉంచుకో” అని మాత్రం అన్నాడు.

“ సీత అత్త వచ్చి మాత్రం ఎన్ని రోజులు ఉంటుంది? తమ్ముడు పోయాడని తెలిసీ, అందరితో పాటు వచ్చింది. అందరూ వెళ్ళిపోయినా .. చిన్నప్పుడు మేం చూసాం! అన్న విశ్వాసంతో, నన్ను ఒంటరిగా వదిలేయ్యలేక ఉండిపోయింది”

“ ఒక్కదానివీ ఏం ఉంటావనీ అనడం”

ఆమాటకు కొడుకు వంకే కళ్ళప్పగించి చూసింది కాళింది.

ఇంతలో సీత నెమ్మదిగా అడుగులేస్తూ ‘ టీ’ కప్పు పట్టుకుని వచ్చింది ప్రయాణం పెట్టుకున్న మేనల్లుడి కోసం.

అయినా, ఇంకా ఆర్. టి. సీ లో క్లైము సెటిల్ కాలేదుగా, రమ్మంటే .. మాత్రం వెళ్ళిపోగలదా! సమాధానపడింది.

“ నీకెందుకు శ్రమ అత్తా!” అంటూ కప్పు అందుకుని “ కాస్త అమ్మని చూసుకో. మొన్నటివరకూ ‘వాడు’న్నాడు, అనుకునే వాడిని. ఇప్పుడు ఒంటరిదయ్యింది” అని.

“అలాగేలే ” అని మేనల్లుడికి మాట ఇచ్చినందుకు .. నాలుగు నెలల తరువాత ఆమె అన్నగారు విశ్వపతి వచ్చేంతవరకూ ఉన్నది.

★★★

అద్దె ఇంట్లో .. కొత్త వాతావరణంలో బాగానే ఇమిడింది కాళింది.

చుట్టుప్రక్కల అందరూ పరిచయం అయ్యారు. తన బిట్ కాయినూ, చైన్ గ్రూపింగ్ గురించి చెప్పుకొచ్చేది.

“అలాంటివి అంత నమ్మకూడదు. మంచివి కాదు. మొదట్లో ఇచ్చినట్లే ఇచ్చి, తరువాతకి ఏదో ఎసరు పెడతారు” అంటూ ఆసక్తి చూపలేదు ఎవ్వరూ.

ఎంతో స్నేహం ఉన్న ఎదురింటి ‘వనజాక్షి’ ఆసక్తి చూపలేదు.

అలా అని తన ప్రయత్నం మాననూలేదు.

ఆఖరికి ‘గ్యాస్ సిలెండరు’ వేసే అబ్బాయినీ వదలలేదు.

“మాకెందుకండీ .. ఇలాంటివి? నేనేం పెద్దగా చదువుకోలేదు” తప్పించుకోచూసాడు.

“ అబ్బే! తొందరేం లేదు. బాగా ఆలోచించుకుని, వచ్చే నెల సిలెండరు వెయ్యడానికి వస్తావు కదా! అప్పుడైనా చెప్పు. ఇందులో ఓ ముగ్గురిని చేర్పిస్తే చాలు .. నీదేం రూపాయి ఖర్చు కాదు, పైగా డబ్బులు వస్తాయి. నోటి మాటే కదా! పోయేదేముంది? వస్తే లాభమే కదా! అలా చేరేవాళ్ళు ఎవరైనా ఉంటే నా దగ్గరకు తీసుకురా! అంతా నేనే చూసుకుంటాను.” అంటూ హితభోద చేసి, ఫోన్ నెంబరు కూడా తీసుకుంది.

సరిగ్గా మళ్ళీ సిలెండరు వేయడానికి వచ్చినపుడూ, చెబుతుంటే ..

అతను వినీ, వినడంలో వెళ్ళిపోయాడు. ఆ విషయం అంతా ఆలకించిన ఎదురింటి వనజాక్షి లోపల లోపలే నవ్వుకునేది. ఈమె ఎవ్వరినీ వదిలిపెట్టడం లేదు కదా! అన్నట్లు.

చూస్తుండ గానే .. అలా నాలుగేళ్ళు బాగానే గడిచాయి.

ఇంటి ఓనర్స్ అదే అపార్టుమెంటులో ఇంకో ఫ్లాట్లో ఉండడంతో ..

ఓ ఉదయాన్న..

" మా పెద్దమ్మాయి పెళ్ళి కుదిరిందమ్మా! మార్చిలో పెట్టుకుందాం అనుకున్నాం " వచ్చి చెప్పాడు అప్పారావు.

" అలాగా చాలా సంతోషం అండీ! డిగ్రీ చదివిందో! లేదో! అప్పుడే సంభంధం కూడా కుదిరిపోయిందన్న మాట" అంటూ సంతోషం వ్యక్తం చేసింది. ఇంటి ఓనరు ఎంత మంచివాడు, రెండు నెలల తరువాత జరిగే పెళ్లికి ఇప్పటి నుంచే పని గట్టుకు వచ్చి పిలుస్తున్నాడు అన్నట్లు.

" ఈలోపు .. మీరు ఇల్లు ఖాళీ చెయ్యాలి" అంటూ చావు కబురు చల్లగా తేల్చాడు.

" హా" విస్తుపోయింది కాళింది.

" పెళ్ళి అంటే చుట్టాలు అందరూ వస్తారు కదా! ఇల్లు అవసరం. కాస్త ముందుగా చెబితే, అప్పటికి ఎక్కడైనా వెతుక్కుంటారు అని చెప్పడం"

ఇంకేం మాట్లాడలేకపోయింది కాళింది.

" నేను చెప్పాను కదా! స్వంత గూడు అమ్ముకుంటే కష్టాలు పడతాం అని. తిన్నా, తినక పోయినా ఓ మూల పడుకుంటే రోజు గడిచిపోతుందని. అంటే, విన్నావు కాదు. సెంటిమెంటు అన్నావు" అన్నాడు విశ్వపతి ఇంటి ఓనరు వెళ్ళిపోగానే.

ఎంకి పెళ్ళి సుబ్బి చావుకి రావడం అంటే ఇదే. ఆపిల్ల పెళ్ళి కుదరడం ఏమిటీ? తనకి కూర్చున్న పీట కదిలిపోవడం ఏమిటి? దిక్కు తోచలేదు కాళిందికి.

ఆరోజు అన్నయ్య వచ్చి 'ఇంట్లో' చేరడంమే నచ్చింది కాదు.

ఏదో తెలియని విసుగూ, నిరాసక్తతా.

తనకి ఇంకా .. ఓ కొడుకున్నాడన్న ధీమా .. ఎవ్వరు చెప్పినా విన్నది కాదు " ఇల్లు అమ్మాల్సిందే. తను ఇక్కడ ఉండబోదు" అని.

'శని' నెత్తిమీద కూర్చోవడం అంటే, ఇదేనేమో!

★★★

అలాంటి అనుభవాలు ఒకటి, రెండు అయ్యాయి.

అక్కడక్కడే .. ఈ వీధి, ఆ వీధి అన్నట్లు మూడేళ్ళలో .. ఓ రెండు ఇళ్ళు మారారు.

ఈ జీవన పోరాటం తన తప్పిదమేనా? పొరపాటు చేసానా? అని ప్రశ్నల మీద ప్రశ్నలు వేసుకుంటుది కాళింది. ఏం వేసుకుంటే, ఏమిటీ? అది గతించిన గతం.

ఆ రోజు అన్నగారి మీద విసుగైతే .. ఈ రోజు అన్నయ్య అయినా ఉన్నాడు అనుకునేలా.

" మాయిల్లు శుభ్రంగా ఉంచేవాళ్ళు కావాలి. ఈ వయసులో మీరేం చెయ్యగలరు?" సూటిగానే అడిగింది ఓ ఇంటావిడ.

" అయ్యో! మా దగ్గర పని మనిషి ఉంది. ఎప్పుడూ మానదు. అదిగో 'అది' చూపిస్తేనే వచ్చాను. ఈ ప్రక్కనే ఎక్కడో చేస్తుందట. మీ ఇంటికి 'బోర్డు' ఉందని తీసుకు వచ్చింది" అంటూ అక్కడే ఉన్న పనిమనిషినీ పరిచయం చేసింది కాళింది.

" ఆయ్" అంటూ 'అవునన్నట్లు' తలూపింది వెంకటనర్సు.

అది అయిదు అంతస్తుల అపార్టుమెంటు. ఒక్కో ఫ్లోర్కీ నాలుగు పోర్షన్లు. అన్ని సౌకర్యాలూ ఉన్నాయి. ఏమనుకుందో గాని 'ఇద్దరే ఉంటాం' అనడంతో ఆమె ఇల్లు ఇచ్చింది.

ఇల్లు మారినప్పుడల్లా .అద్దెలు పెరుగుతున్నాయే గాని తగ్గడల్లా.

అక్కడికి వెళ్ళిన తరువాత వెంకటనర్సు " ఇల్లు పెద్దది .. తుడుపులు ఎక్కువ అయ్యాయి. జీతం పెంచండి .. లేకపోతే, నా వల్ల కాదు" అంటే చేసేదిలేక మరో 'రెండు వందలు' పెంచింది. ఇల్లు చూపించినామే మానేస్తే .. ఇంటివాళ్ళకి లోకువై పోతానని.

ఖర్చుల మీద ఖర్చులు. ఆదాయం మాత్రం అదే.

కొడుకుతో " అసలే ఓపిక లేకుండా పోయింది. అక్కడికి వచ్చేస్తాను రా " అంటే ..

" నువ్వు వచ్చేస్తే .. మామయ్య ఒంటరి వాడైపోతాడు కదే" అంటాడు. మేనమామ భాధ్యతనీ మీద వేసుకుని చూసేవాడిలా.

" ఇంకా నాకు వండి, వార్చే ఓపిక ఎక్కడుంది? ఈ డెబ్బై రెండేళ్ళ వయసులో"

" సరే! హరిక ని అడుగుతానులే " అంటాడు.

అలా అడుగుతున్నాడో! లేదో! తనకు మాత్రం 'పిలుపు' రావడం లేదు.

హారిక అంటే .. కోడలు. అదీ ఎవరు? స్వంత మేనకోడలు. అన్న కూతురు. చిన్నప్పుడు తన చీరెల్ని .. వోణీలుగా వేసుకున్న పిల్ల. అన్నదానికి పెళ్ళి చెయ్యగలడా? అనుకుంటున్న సమయంలో, తనకు ఎలాగూ భర్త లేడు, మళ్ళీ కొత్త పిల్లని ఎందుకు? తెలిసిన పిల్ల అయితే, బాగుంటుంది కదా అని, అన్నగారి కూతుర్నే చేసుకున్నందుకు .. తను చేదైపోయింది.

★★★

ఆ ఇంట్లోకి వెళ్ళినప్పటి నుంచీ ఏదో ఇబ్బంది.

ప్రక్కనున్న వాళ్ళతో మాట్లాడదాం అనుకున్నా .. ఆ మూడు ఇళ్లలో ఆడవాళ్ళు అందరూ ఉద్యోగస్తులే. పగలు ఎవరూ ఇంట్లో ఉండరు. అన్ని ఇళ్ళకూ తాళాలే. ఇక సాయంత్రాలు తన తో బాతాఖానీ వేసే, తీరిక ఎవరికీ ఉంటుంది?

ఇప్పుడు .. మనుషుల మొహాలు ఎప్పుడు కనిపిస్తాయా అని వెతుక్కోవలసి వస్తుంది.

వస్తే, పనిమనిషీ లేదా వాటర్ అబ్బాయి అంతకుమించి మనిషి అలికిడి లేదు.

అదో అండమాన్ జైలులాగ. డబ్బు ఉన్నా శేష జీవితానికి ఆదరణ లేదు. రోగం వస్తే చూసేవాళ్ళు లేరు.

మంచినీళ్ళు కావాలన్నా, కాళ్ళీడ్చుకుంటూ వెళ్ళాల్సిందే.

అలాంటి సమయంలోనే సీత నుంచి ఫోను.

“ఏం వదినా వంట్లో బాగుండడం లేదట కదా! ఇప్పుడే మీ అమ్మాయి శ్రావణి ఫోన్ చేసి చెప్పింది, అమ్మను కాస్త చూసుకో అని”

“అవునే. మూడు రోజుల మట్టీ జ్వరం. చుట్టుప్రక్కల మాట్లాడడానికి మనిషి లేకపోతేను .. శ్రావణికే ఫోన్ చేసి, పరిస్థితి ఇలా ఉందే అంటే .. అదే, ఏలూరులోనే వాళ్ళ ఇంటి ప్రక్కనున్న ఆర్.ఎం.పీ డాక్టరుకే, సెల్ఫోను .. స్కైప్లో నన్ను చూపించింది. అతను నా నుంచి అన్నీ వివరాలూ తెలుసుకుని .. మందులు రాసి ఇచ్చారు. అది ఫోటో తీసి, పంపిస్తే .. సెల్ తీసుకుని వెళ్ళి .. అన్నయ్య మందులు తెచ్చాడు. అవే వేసుకుంటున్నాను. టైఫాయిడ్ అట ”

“అయ్యో! గోపాలుకి చెప్పావా?”

“ఆ. చెప్పాను. ఆ మందులే వాడు .. ఎవరు వ్రాసి ఇచ్చినా అవే మందులు అన్నాడు”

ఒక్క నిముషం మౌనం తరువాత “ సరే! రేపు వస్తానులే. శ్రావణికి వెళుతున్నానని చెప్పాను” చెప్పింది సీత.

ఆ మాటకి ధైర్యం వచ్చింది కాళిందికి. పోనిలే, రేపటినుంచీ ఇంత కష్టం ఉండదు. ప్రాణం దిగాలాక్కుపోతున్నట్లు ఉన్న తన కష్టంలో పాలుపంచుకోవడానికి మరొకరు వస్తారు.

విశ్వపతీ సంతోషించాడు .. తనకు వంట బాధ తప్పుతుందని.

★★★

మరునాడు సీత .. వస్తూనే చెప్పింది.

“మా శంకరం .. మా స్థలంలో ఇల్లు కట్టిస్తున్నాడని చెప్పాను కదా! అది ఇంకో నెలలో తయారయి పోతుందని అనుకోవడం. అది అయిపోగానే .. ‘మీరు’ వచ్చి ఉంటానంటే .. పైన కూడా రెండు గదులు వేస్తాను .. ఎన్నాళ్లయినా ‘ఇక్కడే’ ఉండొచ్చు అన్నాడు. అందుకు, మా కోడలు కూడా వప్పుకుంది” అని. భర్త ఏదైనా అనుకుంటే అందుకు భార్య అంగీకారం అవసరమే అన్నట్లు.

ఆ మాట వెంటనే, అర్ధం కాలేదు కాళిందికి.

“అంటే” అడిగింది అయోమయంగా చూస్తూ. అర్ధం అయీ .. అవనట్లుగా ఉంది విషయం.

ఎన్నాళ్లయినా అంటే, ‘కడ’ వరకూనా? తను ఇంకా లేవలేక .. మంచం మీదకు చేరితే అప్పుడూనా? ఇప్పటికే తను అలానే ఉంది.

“అంటే, ఏముంది? మనమేం .. పరాయివాళ్ళం కాదు. చిన్నప్పుడు అందరం .. ఒకే ఇంట్లో పెరిగినట్లు పెరిగాం. తల్లి లేని .. నేను ఎక్కువగా మీ అమ్మ దగ్గరే అంటే ‘అత్త’ దగ్గరే పెరిగాను. ఇప్పుడా మీ గోపాల్ నిన్ను పిలవడం లేదు. అందుకే, వచ్చి మా దగ్గర ఉండండీ .. అనడం” విశదపరచింది సీత.

అప్పటికి విషయం అర్ధమయ్యి, ముఖంలోకి కళ వచ్చింది కాళిందికి.

గాలివాటుగా కొట్టుకుని పోయే, తన జీవిత నావకు చుక్కాని దొరికినట్లూ, బ్రతుకు కష్టం అప్పుడే తొలగిపోయి మనసు తేలిక పడ్డట్టూ అయి, గుండెల నిండుగా ఊపిరి పీల్చుకుంటూ ..

అక్కడే తన మంచం ప్రక్కనే కూర్చున్న సీత చేతిని .. తన చేతిలోకి తీసుకుంటూ ..

“పోనీలేవే, ఆ మాట అన్నావు .. అంతే చాలు. అదే కడుపు నిండి పోయింది. నీకా కాలు ఇబ్బంది. సరిగా నడవలేకపోయినా .. అయినా అన్నావు. మాములు వాళ్ళ కన్నా పెద్దమనసుతో. అదే సంతోషం. కడుపు నిండిపోయింది. అయినా అలా ‘వస్తే’ మా అబ్బాయి బాధ పడడూ ” అంత సంతోషంలోనూ నొచ్చుకుంది కాళింది .. సీత చేతిని వదిలేస్తూ.

కొడుకు బాధడడం సహించలేనిదానిలా.

“ఏం పడడు. కనీసం తల్లిని ఎవరో ఒకరు చూస్తున్నారని సంతోషపడతాడు” చెప్పింది సీత స్థిరంగా .. వదిలేసిన వదిన చేతి మీద .. తన చేతిని వేస్తూ ‘నా మీద నమ్మకం ఉంచూ’ అన్నట్లు భరోసాగా.


*With Best Wishes from*

American Telugu Association
Passion For Our Culture, Compassion For Our People
అమెరికా తెలుగు సంఘం

*With Best Wishes from*

TECH365

A Princeton IT Services' Company

https://tech365.io

VAJR

JEWELS

eNTERNET

Business Systems, Inc

CITIAIR

Cheap flight ticket deals to India

We Just Don't Match it! We Beat It!

Call 24/7 (888) 248 4697

Book Online

CitiairTravel.com

5300+ Google Review

Google

Reviews ★★★★★

# పుణ్యపురుషుడు

**జొన్నలగడ్డ రామలక్ష్మి**

‘పురుషులందు పుణ్యపురుషులు వేరు’ అన్నాడు వేమన. అనడానికి కొన్నేళ్లముందు తనూ పుణ్యపురుషుడు కాదుట. ఐనా ఆయనకి యోగి అన్న గౌరవప్రదమైన బిరుదు దక్కింది.

పరమదుష్టుడైనా సరే, మార్పొస్తే చాలు. పతనమైనా సరే, పశ్చాత్తాపపడితే చాలు. గౌరవించడానికి సమాజం ఎదురుచూస్తుంటుందనడానికి ఉదాహరణలు వాల్మీకితోనే మొదలయ్యాయి. అదీ పురుషుడి అదృష్టం!

స్త్రీకి అలాంటి అవకాశం లేదు. పతనమవడంలో తన తప్పు లేకపోయినా కూడా, ఆమె ఎన్నటికీ పుణ్యస్త్రీ కాలేదు.

ఈ వివక్షకు స్త్రీలు అలవాటు పడిపోయారు. ఎంతలా అంటే– ఈ వివక్షను సమర్థించడంలో ప్రధానపాత్రను తామే పోషించడానికి పోటీ పడతారు.

కంప్యూటర్సులో పీజీ చేసిన నేను, ఈ వివక్షను చిన్నప్పుడే గుర్తించాను. ఎదురు తిరగాలని చదువుకునే రోజుల్లోనే గట్టిగా అనుకున్నాను. హైస్కూల్లో, కాలేజిలో చాలామంది అబ్బాయిల్ని అందీఅందక ఊరించేదాన్ని. కానీ వాళ్లు మరీ దగ్గరగా వస్తే, ఎలాగో తప్పించుకునేదాన్ని. శీలం పోతుందని కాదు. శీలమనేది ఉంటే, అది ముందు అబ్బాయికీ, ఆతర్వాతే అమ్మాయికీ పోతుందని నమ్మాను. ఐనా ఎందుకో శీలాన్ని కాపాడుకోవడం నా ధర్మం అన్న భావంనుంచి బయటపడలేకపోతున్నాను.

నా సందిగ్ధాన్ని, ‘మిడిల్ క్లాస్ వాల్యూస్’ అని నిరసిస్తాడు నా భర్త విక్రం. ఐతే ఆ వాల్యూస్ కోసమే ఏరికోరి నన్ను పెళ్లి చేసుకున్నాడని తెలుసు. కానీ తనొప్పుకోడు. ‘హైసొసైటీ హిపోక్రసీ’ అని నేనంటే ముచ్చటగా నవ్వేస్తాడు.

మా పెళ్లయి రెండేళ్లయింది. విక్రం చామనచాయలో తెలుపుకి తక్కువ, నలుపుకి ఎక్కువ. డబ్బులోనూ నలుపుకి ఎక్కువ, తెలుపుకి తక్కువ. సమాజంలో అతడికున్న విలువకి నల్లడబ్బే కారణం. మా పెళ్లయిన ఆర్నెల్లకే విక్రం నాకోసం ఓ డబుల్ బెడ్రూం ఫ్లాట్ కొన్నప్పుడు నల్లడబ్బుని నేను నిరసించలేదు.

అతడు బిజినెస్ టూర్లో ఉన్నప్పుడు నేను నా ఫ్లాట్ కొచ్చి ఉంటాను. ఈరోజూ అలాగే నా ఫ్లాట్ లోనే– హాల్లో సోఫాలో కూర్చుని, టీపాయ్ మీదున్న మోనిటర్ చూస్తున్నాను.

వంటింట్లో పనిమనిషి సీత గిన్నెలు తోముతోంది. నేను గమనిస్తానని తెలుసేమో శ్రద్ధగానే పనిచేస్తోంది. కానీ నా ఆలోచనలు పుణ్యపురుషుడు వరుణ్ చుట్టూ తిరుగుతున్నాయి. అతడు ఇంకో అరగంటలో ఇక్కడికి రావాలి. అప్పటికి సీత బెడ్రూంలో ఇల్లొత్తుతూ ఉండాలి. ఆ దృశ్యం మోనిటర్లోంచీ వరుణ్ చూడాలి. సీత వెళ్లిపోయేక ఇంట్లో నేనూ, వరుణ్ ఇద్దరమే ఉంటాం. తర్వాత...

వేట మొదలౌతుంది. మామూలు వేట కాదది. పులులూ, సింహాలకంటే క్రూరమైన మగాణ్ణి పట్టే వేట అది. నాకిష్టమై ఆ వేటకు దిగలేదు. అంతా విక్రం లీల!

పెళ్లైన కొత్తలో ఓ నెల్లాళ్లు ఇండియాలోనూ, రెణ్ణెల్లు ఫారిన్ లొకేషన్లలోనూ– మా హనీమూన్. అప్పుడు జీవితం ఓ రంగులకల అనిపించింది. కానీ ఆ తర్వాత మా విహారాలు ఆగిపోయి, నాది జనానా జమానా అయింది. ఆ తర్వాత– విక్రం మనసు కూడా, అతడి డబ్బులాగే తెలుపుకి తక్కువ, నలుపుకి ఎక్కువ అని తెలిసింది.

ఓసారి విక్రం ఒక్కడూ స్విట్జర్లాండ్ వెళ్లి రెండు వారాలున్నాడు. ఆ సమయంలో అతడి కజిన్ జైరాజ్ ఓరోజున ఏకాంతంలో ఉన్న నా దగ్గరకొచ్చి చొరవ చేశాడు. చెంప ఛెళ్లుమనిపించాను. జైరాజ్ తడబడలేదు, “వయసులో ఉన్నావ్. పది రోజుల్నించి మగతోడు లేదు. స్విట్జర్లాండులో ఉన్న విక్రంకి న్యూ రిక్రూట్ పాయల్ తోడుంది. నువ్వు మనిషివి కాదా, ఉప్పు కారం తినడం లేదా? లెటజ్ ఎంజాయ్, నో ఇన్హిబిషన్స్” అన్నాడు చెంప తడుముకుంటూనే.

హైసొసైటీకి ఇది మామూలేనని విన్నాను. ఐనా జైరాజ్ మాటల్ని పూర్తిగా నమ్మలేక, స్విట్జర్లాండులో ఫేస్‌బుక్ ఫ్రెండ్ లేఖినికి విక్రం వివరాలు చెప్పాను. తను వాళ్లని కలుసుకుని, వాళ్లతో సెల్ఫీ కూడా తీసుకుని నాకు పంపింది. ‘ఎనీ డౌట్స్’ అంటోంది ఆ ఫొటో.

తిరిగొచ్చేక జరిగింది చెప్పి విక్రంని నిలదీస్తే– విక్రంకి జైరాజ్ మీద కోపం రాలేదు. ‘చెంప ఛెళ్లుమనిపించావుగా, మరి నీ జోలికి రాడులే’ అన్నాడు. లేఖిని గురించి మాత్రం, “అనవసరంగా ఆ అమ్మాయిని శ్రమ పెట్టావ్! నన్నడిగితే నేనే చెప్పేవాణ్ణిగా” అన్నాడు.

“నీకు తప్పనిపించడం లేదా?” అంటే– “ఫర్గెట్ ది మిడిల్ క్లాస్ వాల్యూస్ డార్లింగ్! ఆడదానికి కావాల్సింది సెక్యూరిటీ. అది నీకిచ్చాను. బీ హ్యాపీ. మగాడికి కావాల్సింది వెరైటీ. లెట్ మీ బీ హ్యాపీ” అని తేలిగ్గా నవ్వేశాడు.

“మగాడు వెరైటీ కోరడాన్ని సమర్థించేవేనా, హైసొసైటీ వాల్యూసంటే?” అన్నాను కోపంగా.

“కమాన్ డార్లింగ్! మగాడి వాల్యూస్ కి మిడిలూ, హై క్లాసులుండవు. నువ్వు కనుక వాల్యూస్ కోసం ఓ మిడిల్ క్లాస్ వాణ్ణి చేసుకున్నావనుకో. వాడు నేనిచ్చే సెక్యూరిటీ ఇవ్వలేడు. కానీ వాడూ వెరైటీ కోరతాడన్నది గ్యారంటీ”

నాకు నచ్చకపోయినా అతడి మాటలో నిజముంది. సమాజ నియమాల్ని పాటించకపోతే, ఆడది అపరాధభావంతో తలొంచుకుంటుంది. పురుషుణ్ణన్న అహంతో, మగాడు రొమ్ము విరుచుకుని తిరుగుతాడు.

నాకుక్రోషమొచ్చింది, "ఐతే నాదీ నీ రూటే. నాకొద్దీ సెక్యూరిటీ. నాకూ కావాలి వెరైటీ" అన్నాను.

చెంప ఛెళ్లుమనిపిస్తాడనుకున్నాను. కానీ మళ్లీ తేలికగా నవ్వేశాడు విక్రం.

"దట్స్ గుడ్. నువ్వలా చేస్తే నాకూ గిల్టీ ఫీలింగుండదు. నా సరదాలకి నువ్వడ్డు రాకు. నీ సరదాలకి నేనడ్డు రాను. ఎటొచ్చీ చిన్న జాగ్రత్త! ఏంచేసినా గుట్టు పాటించాలి. మన మధ్య గొడవలొచ్చినా రచ్చకెక్కకూడదు. మనకి పుట్టే బిడ్డ డీఎన్యే టెస్టుకి నిలబడాలి. మనం మామూలోళ్లం కాదు. మీడియా దృష్టంతా మనమీదే ఉంటుందని మర్చిపోకు" అన్నాడు. విక్రం

తెల్లబోయాను. అతడిది విశాలహృదయమనాలో, బలహీనతని జయించలేని అసహాయత అనాలో, విలువల్ని కాదనలేని నా మధ్యతరగతి మనస్తత్వంపై నమ్మకమో అర్థం కాలేదు. "అగ్నిసాక్షిగా పెళ్లి చేసుకున్న దంపతులం మనం. నీకీ ఏర్పాటు బాగుందా?" అన్నాను అసంతృప్తిగా.

"ఏం చేసేది? నాకునేనుగా అమ్మాయిల వెంటబడ్డంలేదు. నా డబ్బు, హోదా చూసి వాళ్లే తమ అందాన్ని ఎర వేస్తున్నారు. పడిపోవడం బలహీనతే కానీ, మగాడిగా నాకది సహజం" అన్నాడు విక్రం.

"అందరు మగాళ్లూ అలా ఉండరు. పురుషులందు పుణ్యపురుషులూ ఉంటారు" అన్నాను.

"ఐతే అలాంటి పుణ్యపురుషుడు ఒకే ఒక్కణ్ణి చూపించు. నన్ను నేను మార్చుకుంటాను" అన్నాడు విక్రం. అదో సవాలులాగా ఉంది, బాధ్యతను నామీదకు నెట్టేస్తున్నట్లూ ఉంది. నేను మాత్రం, 'దొరికావులే' అనుకుని, "ఈరోజునించే నేనా ప్రయత్నం మీదుంటాను. సరేనా?" అన్నాను. విక్రం కూడా ఆ విషయంలో తనూ సీరియస్సే అన్నట్లు, వెంటనే నాకోసం ఈ అపార్టుమెంటు కొన్నాడు.

అప్పట్నించీ వేటకోసం- పార్టీల్లో, థియేటర్లల్లో, పార్కుల్లో- తిరుగుతున్నాను. అన్యోన్యదంపతుల్ని గమనించి వాళ్ల వివరాలు సేకరించి, నాకు అనువనిపించిన మగాణ్ణి ఎంచుకోవడం ఆ వేటలో మొదటి భాగం. తర్వాత ఆ మగాడు ఒంటరిగా ఎప్పుడు దొరుకుతాడా అని- జింకకోసం మాటేసిన పులిలా కాచుకునేదాన్ని. పరిచయం చేసుకుని నా ఇష్టాన్ని సూచించి, నా ఫ్లాటుకి రప్పించేదాన్ని. అక్కడ వాళ్లని రెచ్చగొట్టడానికీ, వాళ్లు రెచ్చిపోతే అమాయకత్వం నటించడానికీ, నేను వారిస్తే ఆవేశంలో దౌర్జన్యానికి పాల్పడినవాళ్లని అదుపు చేసి బెదిరించడానికీ పథకాన్ని రూపొందించాను.

వయసు, సొగసు, అందం, ఆకర్షణ- ఆపైన డబ్బు ఉన్న ఆడదాన్ని. నేను తల్చుకుంటే ప్రియులకు కొదవా?

అలా ఇప్పటికి నలుగురొచ్చారు నా ఫ్లాటుకి. ఒక్కడూ పుణ్యపురుషుడు కాదు. ఐదోవాడు సారథి పుణ్యపురుషుడు కాదు కానీ, నా అదృష్టమో, దురదృష్టమో- అతడు సైకియాట్రిస్టు.

పార్కులో ఒంటరిగా కలిసినప్పుడు, నేనతణ్ణి నా చూపులతో హిప్నాటైజ్ చేస్తున్నానని అనుకున్నాను కానీ, అతడే నన్ను హిప్నాటైజ్ చేసి, నా పథకం తెలుసుకున్నాడు. నేనతణ్ణి నా ఫ్లాటుకి ఆహ్వానించినప్పుడు, "నువ్వు చాలా డేంజరస్ గేం ఆడుతున్నావ్. తొందరగా ఆపెయ్యకపోతే, నీ జీవితమే నాశనమౌతుంది" అన్నాడు. ముందు బుకాయించాలనుకున్నాను. కానీ, అతడు నా పథకాన్ని నాకంటే బాగా వివరించేక, ఇక దాచేదేముందిలే అనుకుని- కాసేపటికి నా కథ చెప్పాను. సారథి నిట్టూర్చి, "నీ స్పందనలో న్యాయముంది కానీ, ఇది పురుషప్రపంచం. ఇక్కడ పురుషుడిదెప్పుడూ విన్-విన్ సిట్యుయేషన్. ఇప్పుడు నువ్వూ నేనూ దగ్గరైతే- నీది పతనం, నాది అనుభవం. నువ్వనుకునే వేట కూడా పురుషులకి ఆనందాన్నే ఇస్తూ, నిన్ను అసంతృప్తికి గురి చేస్తుంది" అన్నాడు.

అప్పుడు నా బుర్రలో ఏదో వెలిగింది, "ఇవన్నీ నాకూ తెలుసు. జీవితం నాశనమైనా సరే, వేట ఆపరాదను కున్నాను. కానీ ఇక వేట ఆపేయొచ్చు. ఎందుకంటే, నేను వెదుకుతున్న పుణ్యపురుషుడివి నువ్వే! అందుకు నిదర్శనం, నువ్వు నా ఫ్లాటుకి రాననడమే!" అన్నాను.

"నీ మనసు చదివి నీ అసలు ఆలోచనలు పసికట్టాను కాబట్టి, రానన్నాను. వచ్చానో, నిన్ను కాదనగల నిగ్రహం నాకు లేదని నిజాయితీగా ఒప్పుకుంటున్నాను!" అన్నాడు సారథి.

మనసులో కించిత్ గర్వం. అంతలోనే రవంత సిగ్గు. ఆ వెంటనే వాస్తవ స్ఫురణ. "నువ్వు సైకియాట్రిస్టువి. నువ్వే ఆ పుణ్యపురుషుడివని విక్రంని నమ్మించడం నీకు కష్టం కాదు" అన్నాను బ్రతిమాలుతున్నట్లు.

సారథి కాసేపు ఆలోచనలో పడ్డాడు. తర్వాత నెమ్మదిగా, "వేట ఆపాలని మనస్ఫూర్తిగా అనుకుంటున్నావని నమ్మకం కుదిరింది కాబట్టి నీకు- అసలు సిసలు పుణ్యపురుషుడు వరుణ్‌ని పరిచయం చేస్తాను" అన్నాడు.

వరుణ్ అతడి మిత్రుడు. నీతికీ, నిజాయితీకీ, నిబద్ధతకీ, విలువలకీ తన తర్వాతే ఎవరైనా! పెళ్లయిన మరుక్షణం నుంచే భార్య అతడికి నిజంగా అర్థాంగి ఐపోయింది. మనసుకి నచ్చిన ఆదర్శాల్ని నియమంలా పాటిస్తాడు. ఇక పరోపకారం విషయానికొస్తే- అందుకు ఏమైనా చేస్తాడు, ఎంత రిస్కయినా తీసుకుంటాడు.

"అతణ్ణి నేను కలవడమెలా?" అన్నాను.

"నీకతడు ఒంటరిగా దొరకడు. కాబట్టి నేనే అతణ్ణి నీవద్దకు పంపుతాను" అన్నాడు సారథి.

"నువ్వు పంపితే వస్తాడా?"

"వస్తాడు? నేనతడికి నువ్వు నా పేషెంటువని చెబుతాను. డిప్రెషన్లో ఉన్నావనీ, కాంప్లెక్సుతో బాధపడుతున్నావనీ, ఆ కారణంగా నీ ప్రవర్తన విపరీతంగానూ, అపార్థాలకు దారి తీసేదిగానూ ఉంటుందనీ నమ్మబలుకుతాను. నీతో ఏకాంతంలో హుందాగా

ప్రవర్తించడమే, తగిన చికిత్స అని నమ్మిస్తాను. తప్పక వస్తాడు” అన్నాడు సారథి.

అర్థమైంది. వరుణ్ నాకు ఉపకారం చేస్తున్నాననుకుని వచ్చి, నా ఉచ్చులో పడతాడు. తర్వాత నా ఆకర్షణకి తట్టుకోగలడా? సారథి దృష్టిలో ఇంకా పుణ్యపురుషుడిగానే కొనసాగగలడా?

అసలు సారథి వరుణ్ గురించి నిజమే చెబుతున్నాడా? నా ఉచ్చునుంచి తప్పించుకుందుకు వరుణ్‌ని ఎరగా చూపిస్తున్నాడా? వరుణ్ అతడికి మిత్రుడా, శత్రువా?

వరుణ్ రాకకి సారథి ఈరోజు ముహూర్తం పెట్టాడు. నేను ఇంట్లో వరుణ్ కోసం ఎదురు చూస్తున్నాను.

అంతలో కాలింగ్‌బెల్ మ్రోగింది. మోనిటర్లో చూస్తే సీత బెడ్రూంలో ఉంది. చీర ఎగగట్టి కూర్చుని నేల ఒత్తుతోంది. ఆ పని చేస్తున్నప్పుడామెకు ఇతరులు తనని గమనిస్తున్నారన్న స్పృహ ఉండదు. అదే నాక్కావలసింది కూడా!

ఒకసారి నన్ను నేను చూసుకున్నాను. నైటీలో కొంచెం సెక్సీగానే ఉన్నానని అనిపించింది. అయినా సంకోచించ కుండా వెళ్లి తలుపు తీస్తే- ఎదురుగా ఆరడుగుల అందగాడు.

అంతకుముందు ఇద్దరం ఫోన్లో విడియో చాట్ చేశాం. నేరుగా మనిషిని చూడ్డం ఇదే ప్రథమం.

నన్ను చూసి కొంచెం ఇబ్బందిపడి, లోపలికి రావడానికి తటపటాయిస్తుంటే, “నైటీలో ఉన్నాను మన్నించాలి” అని నవ్వుతూ పక్కకు తప్పుకుని లోపలికి దారి చూపించాను.

మాట్లాడకుండా లోపలికొచ్చాడు. ఇద్దరం హాల్లోకి నడిచాం. అతడు సోఫాలో కూర్చున్నాడు. నేనతడికి ఎదురుగా కూర్చున్నాను. సీత మా ఇద్దరికీ కనిపించే పొజిషన్లో ఉంది మోనిటర్.

“సీతా! గది ఒత్తడం అవ్వగానే నువ్వు వెళ్ళిపోవచ్చు. ఈ వేళ్టికి ఇంకేపనీ లేదు” అన్నాను మోనిటర్లో చూస్తూ. అతడి దృష్టిని మోనిటర్ వైపు మళ్లించడం నా పథకంలో భాగం.

అంతవరకూ నావంక చూడకుండా అటూఇటూ చూస్తున్న వరుణ్ దృష్టి మోనిటర్ మీదకు మళ్లింది. తను వచ్చింది సీత కోసమే అన్నట్లు, తదేక దీక్షతో ఆమెనే చూస్తున్నాడు.

సీత ఇల్లొత్తడం అయింది. లేచి నిలబడి నడుముకి బిగించి కట్టిన పైట చెంగు తీసి దులిపి సరిచేసుకుంది.

ఆ మాత్రానికే వరుణ్ సోఫాలో వెనక్కి వాలి కళ్లు మూసుకున్నాడు. ‘ఇతగాణ్ణి ముగ్గులోకి దించడం అంత సులభం కాదు’ అనుకుంటూ, ‘ఇది నీకు మెడిటేషన్ సమయమా?’ అన్నాను.

“మామూలుగా ఐతే కాదు. కానీ సారథి నాకప్పగించిన బాధ్యతకి ధ్యానం అవసరమే” అన్నాడతడు కళ్లు తెరవకుండానే. మరి కళ్లు తెరిస్తే, ఎదురుగా నైటీలో నేను- తెలుగు సినీప్రేక్షకుల్ని రెచ్చగొట్టే ఉత్తరాది భామల్లా!

సీత వెళ్లిపోయింది. “డ్రెస్ మార్చుకుని వస్తాను. అప్పుడు మాట్లాడుకుందాం” అని బెడ్రూంలోకి వెళ్లాను.

ముందు నైటీ తీసేశాను. అప్పుడు నా ఒంటి మీద నూలుపోగు లేదు.

అందగత్తెని. ఒంటి సంరక్షణలో పొందికగత్తెని. ప్రొఫెషనల్ మోడల్స్ కూడా అసూయపడే అంగసౌష్టవం నాది.

అబ్బురంగా నన్ను నేనే చూసుకున్నాను. నాతోపాటు మరో రెండు కళ్లు, అవీ మగ కళ్లు- నన్ను గమనిస్తాయని తెలుసు. ఎందుకంటే హాల్లో మోనిటర్ ఆఫ్ చెయ్యలేదు. దాని రిమోట్ వరుణ్‌కి ఇవ్వలేదు.

అతడు నన్ను మోనిటర్లో చూస్తున్నాడని తెలియనట్లే నటిస్తున్నాను. అతణ్ణి వీలైనంతగా రెచ్చగొట్టాలి మరి!

బీరువా దగ్గరికెళ్లి తలుపు తీశాను. ఎక్కువగా చుడీదార్లు వేసుకునే నేను, అప్పుడు మాత్రం చీర ఎంచుకున్నాను. లంగా, బ్లౌజు, బొట్టు, గొలుసు- అన్నీ చీరకు మ్యాచ్ అయ్యేవే.

తీరుబడిగా దుస్తులు ధరించాను. ధరించడంలో వెబ్ సిరీసుల్లో ఓటీటీ వాళ్లు ఉత్సాహపడే సెక్సీ పోజులిచ్చాను. తర్వాత హాల్లోకి వెడితే, అక్కడి దృశ్యం నేను ఊహించనిది.

మోనిటర్లో బెడ్రూం స్పష్టంగా కనిపిస్తోంది. వరుణ్ సోఫాలో వెనక్కు వాలి కళ్లు మూసుకుని ధ్యానంలో ఉన్నాడు. బహుశా నేను నైటీ తీయబోతున్నప్పుడే ధ్యానం మొదలెట్టేసి ఉంటాడు.

“మేనక వచ్చేసింది. చేసేది తపస్సు అయితే ఇక చాలించు” అన్నాను. అతడు కళ్లు తెరిచి నన్ను చూశాడు. ముఖంలో నేనాశించిన ఆవేశం లేదు. చిన్నగా నవ్వి, “యు ఆరే బ్యూటిఫుల్ వుమన్ అండ్ యు హావే బ్యూటిఫుల్ బాడీ. నీ డ్రెస్ సెన్సు అద్భుతం. ఓసారి మా ఇంటికొచ్చి నా భార్య హేలకి టిప్పు ఇవ్వాలి” అన్నాడు.

‘నీ భార్య ప్రస్తావన తేవడానికి ఇదా సమయం. వెరీ అన్‌రొమాంటిక్’ అనుకుంటూ, “ష్యూర్” అన్నాను. ఇద్దరం అరగంటసేపు మాట్లాడుకున్నాం. నా డిప్రెషన్ పోగొట్టాలనో ఏమో, నేనేం మాట్లాడినా అందులోంచి నాకే తెలియని భావాలు వెలికితీసి నన్ను పొగుడుతున్నాడతడు. ఆ మాటల్లో సమయస్ఫూర్తి, హాస్యచాతుర్యం, సాహితీ పరిజ్ఞానం, తెలివి ఉన్నాయి. తనకంటే ఎక్కువగా ఎదుటివారి గురించి మాట్లాడే హుందాతనముంది.

‘ఇలాంటివాడుంటే, ఏం తడితే అది కాగితంమీద బరికేసి గొప్ప కవిని అనిపించుకోవచ్చు’ అనుకున్నాను.

అతడి సమక్షం నాకు ఆహ్లాదంగా అనిపించింది. మనసు నిర్మలమైంది. అతడు సెలవు తీసుకుంటాననేదాకా, అతణ్ణి రప్పించింది వేటాడ్డానికన్న విషయమే గుర్తు లేదు. సారథి చెప్పిందాన్నిబట్టి, స్టెప్ వన్ లో నా వేట ఫెయిలవచ్చన్న అనుమానముంది. అందుకే స్టెప్ టూకి అన్నీ సిద్ధం చేసుకున్నాను.

“నీ పరిచయం నా అదృష్టం. ఈరోజు నీతో ఇలా మాట్లాడ్డం నాకో గొప్ప అనుభవం. నా మనసెంతో తేలికపడింది. నౌ ఐ హావే రిక్వెస్ట్. విల్ యు అబ్లైజ్” అన్నాను.

అతడు క్షణం కూడా తటపటాయించకుండా, “ష్యూర్” అన్నాడు.

స్టార్ హోటల్ కౌశిక్‌లో రొమాన్సిటీ అనే మినీ థియేటర్లో లఘుచిత్రాలు ప్రత్యేకంగా తీయించి వేస్తుంటారు. నిడివి అరగంట. టికెట్ వెయ్యిరూపాయలు. టూరిస్టులకని ఉద్దేశించబడినవి కాబట్టి, వాటికి ఎక్కువ పబ్లిసిటీ ఉండదు. చూసేవాళ్లు సాధారణంగా జంటలుగా వస్తారు. ఒంటరిగా వచ్చినవాళ్లు- సినిమా కాగానే జంటకోసం పరుగెడతారు. పెళ్లయిన కొత్తలో నేను, విక్రం ఓ ఫిల్మ్ చూసి- జంటగానే ఇంటికి పరుగెత్తాం.

“ఎల్లుండి రొమాన్సిటీలో సాయంత్రం నాలుగుకి ‘ఈ ప్రేమలు మాకొద్దు’ అనే షార్ట్ ఫిల్మ్ ఉంది. అది నీతో చూడాలనుంది. రెండు టికెట్లు తెప్పించి ఉంచాను. ఈ వేళ టాకింగ్ లాగే, లెటజ్ ఎంజాయ్ అనదర్ థర్టీ మినిట్ సెషన్ వాచింగ్ ఎ ఫిల్మ్. ప్లీజ్ డోంట్ సే నో’ అంటూ టికెట్లున్న కవరు అతడికి అందించాను.

వేటలో ఇది నా బ్రహ్మాస్త్రం. ఇంతవరకూ ఎవరిమీదా ప్రయోగించాల్సిన అవసరం రాలేదు. దీన్ని బ్రహ్మాస్త్రం అని ఎందుకన్నానంటే- రామాయణకాలంనుంచీ బ్రహ్మాస్త్రానికి కట్టుబడ్డం ఓ మర్యాదగా చెలామణీ ఔతోంది.

వరుణ్ వద్దనలేదు సరికదా, “ష్యూర్” అన్నాడు. ఆ తర్వాత ఆ రోజుకోసం చాలా అసహనంగా ఎదురు చూశాను. వరుణ్ ఏంచేస్తాడోనని ఉద్వేగం!

ఆ రోజు రొమాన్సిటీ మినీ థియేటరు దగ్గర వరుణ్ కనబడితే, కలా నిజమా అనుకున్నాను. అతడు తనే నాదగ్గరకొచ్చి పలకరించి, నా చేతికో టికెట్ అందించి, “ఇది నీ టికెట్. అంత సులువుగా దొరకలేదు. కొంచెం ఇన్‌ఫ్లుయన్సు ఉపయోగించాల్సి వచ్చింది” అన్నాడు.

“నేను రెండు టికెట్లిచ్చానుగా. మళ్లీ ఇదెందుకు?” అన్నాను ఆశ్చర్యంగా.

“నేనే సినిమా చూసినా పక్కన నా భార్య ఉండాలని నియమం పెట్టుకున్నాను. నిజానికి ఈ షార్ట్ ఫిలింమీద నాకు ఆసక్తి లేదు. నీకు మాటిచ్చానని వచ్చాను. హేలకి కూడా ఈ సినిమామీద అంత ఆసక్తి లేదు. నా మాట నిలబెట్టడం కోసం వచ్చింది. అందుకని నీకోసం మూడో టికెట్ తీసుకోవలసొచ్చింది” అన్నాడు వరుణ్.

నా కళ్లు హేలకోసం వెదికాయి. అది గమనించిన వరుణ్, “నెట్లో ఈ షార్ట్ ఫిల్మ్ రివ్యూ చదివింది హేల. ఫిలిం చూడ్డానికి మొహమాటంగా ఉందిట. అందుకని మొహం కనబడకుండా ముసుగులో ఉంది. ఇక్కడికి రాగానే థియేటర్లోకెళ్లి సీట్లో కూర్చుంది. నేను టికెట్ నీకివ్వడంకోసం ఇక్కడ ఆగాను” అన్నాడు వరుణ్.

“పుణ్యపురుషుడు ఒకేఒక్కణ్ణి చూపించు. నన్ను నేను మార్చుకుంటాను” అనే విక్రంలాంటివారికి సమాధానంలా కనిపించాడు వరుణ్. అప్రయత్నంగా అతడికి చేతులు జోడించాను.

ఆ తర్వాతేమయిందీ, నా వేట ఆగిందా, విక్రం మారాడా అన్నది- ఈ కథ చదివే విక్రం లు తమకు తామే తెలుసుకోగలరని స్వాభిప్రాయం...


*With Best Wishes from*



SIDDHENDRA KUCHIPUDI ART ACADEMY
FOUNDER AND ARTISTIC DIRECTOR: SWATHI ATLURI-GUNDAPUNEEDI
PHONE: 732-429-2948
EMAIL: SIDDHENDRAKUCHIPUDI@GMAIL.COM
WWW.SIDDHENDRAKUCHIPUDIARTACADEMY.COM
HTTPS://WWW.FACEBOOK.COM/SIDDHENDRAKUCHIPUDI

Sponsors:
NEW YORK LIFE
Balaji Flowers Usa
GODAVARI USA | CANADA
SOUTHERN SPICE
BIRYANI JUNCTION
Srilatha Collections LLP | Website: srilathacollections.com

Media Support :
mana TV HD
TV5 NEWS
TVASIA TELUGU
TELUGU NRI RADIO
TV9
GNN
SAKSHI TV
US 1 TELEVISION
SUNRISE TV

# నిదురించే తోటలోకి

డా. ఎమ్. సుగుణరావు

నాకు ఆశ్చర్యం కలిగించే విషయం నేను చేసిన ఈ పనిని కొంతమంది సాహసం అనడం! నిజంగా సాహసమా! నా ఆనందంకోసం, ఆత్మసంతృప్తి కోసం చేసింది. ఈ నిర్ణయం తీసుకోవడం వెనుకనా శ్రీమతి శ్రావణి కొండశిఖరంలా నిలబడింది. ఈ నిర్ణయానికి మూలం ఎక్కడపడింది? అమెరికన్ కాలనీలో అంటే అమెరికాలోని కాలనీకాదు. ఆంధ్రదేశంలోని ఒక నగరంలోని వీధి. ఆ వీధిలో ఉండేవి అమెరికా వెళ్ళిపోయిన సంతానం కోసం వేచి చూస్తూ రోజులు గడిపే తల్లితండ్రులు.

నేను ఈ ఊరొచ్చి పదిహేనురోజులయ్యింది. ఆ కాలనీలో క్లినిక్ ప్రారంభించి వారం రోజులయింది. వేరే జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యుడిగా పనిచేసి నా శ్రీమతి ఉద్యోగరీత్యా ఆ ఊరు వచ్చేసాను. నేను వచ్చేముందు ఆ కాలనీలో క్లినిక్ నడిపేది డాక్టర్ సాంబమూర్తిగారు. ఆయన అమెరికా వెళ్ళిపోయారు కొడుకుల దగ్గరకు. నన్ను ఆ క్లినిక్ చూడమనడంతో ఒప్పుకున్నాను. అరవయ్యేళ్ళు 'పైబడిన 'పేషంట్లతో వింతయిన అనుభవం. చెప్పిందే చెపుతారు. విసుగొస్తుంది. అయినా తప్పదు. వాళ్ళకు ఏ ట్రీట్మెంట్ ఇవ్వక్కరలేదు. వాళ్ళు చెప్పేది వింటే చాలు.

ప్రస్తుతం క్లినిక్ లో ఉన్నాను. సమయం సాయంత్రం ఆరయ్యింది. 'పేషంట్లతో బిజీగా ఉన్నాను. నా ఎదురుగా ఓ ముసలాయన. ఆయన చెప్పింది విని, ప్రిస్క్రిప్షన్ రాసి బయటకు పంపేసరికి ఫోన్ మోగింది.

"హలో...నేను ఫణికర్, బావున్నావా?!" అన్నాడు

"బావున్నాను. ఎక్కడున్నావ్?" అన్నాను.

"నేను బోర్డర్లో ఉన్నాను. జమ్ములో పోస్టింగ్. ఒక ముఖ్యమైన విషయం చెప్పాలి." అన్నాడు.

"ఏంటి?" అన్నాను.

"మన సంగీతం మాస్టారు సదాశివంగారు నువ్వు క్లినిక్ పెట్టిన అమెరికన్ కాలనీలోనే ఉంటున్నారు. కొడుకులు, కూతుళ్ళు అంతా ఉండేది అమెరికాలోనే. పాపం ఈ మధ్యే మాస్టారుగారి భార్య చనిపోయిందట. ఇక మరీ ఒంటరితనం. తనను తాను పూర్తిగా మర్చిపోయారట. ఎవరినీ గుర్తు పట్టడంలేదుట. ఒకసారి వెళ్ళి చూసిరా." అన్నాడు.

"నేనూ విన్నాను. ఆయనను చూడ్డానికి వెళతాను. అయినా ఆయనను రోజూ చూస్తూనే ఉన్నాం. టీవీల్లో, పత్రికల్లో, ఆయన దగ్గర సంగీతం నేర్చుకున్న వాళ్ళంతా ఆయనను వేనోళ్ళ పొగుడుతూ ఆయనను గుర్తు చేసుకుంటున్నారు." అన్నాను.

"ఎంత గొప్ప సంగీత విద్వాంసుడైతే మాత్రం ఇపుడు ఆయన జీవితం చేదుగా మారింది." అన్నాడు ఫణికర్ నిర్లిప్తంగా.

"బాధపడకు. రేపే వెళ్ళి మాస్టారిని చూసొస్తాను. ఆ తర్వాత నీకు ఫోన్ చేస్తాను." అన్నాను.

పేషంట్లను చూడడంలో మునిగిపోయిన నాకు అరగంట తర్వాత తీరిక లభించింది. ఫ్లాస్క్ లో కాఫీ వంపుకుని తాగుతూ ఆలోచనలో పడ్డాను.

ఫణికర్ ను మొదటిసారిగా కలిసింది సదాశివంగారి సంగీతం క్లాసులో. అప్పుడు నా వయసు పధ్నాలుగేళ్ళు. తొమ్మిదో తరగతి చదువుతున్నాను. అప్పటికే నాకు భూతద్దాల కళ్ళజోడు. రాత్రిళ్ళు ఎక్కువసేపు చదివితే తలపోటు బాగా వచ్చేది. ఎన్ని మందులు వాడినా తగ్గలేదు. ఎవరో సలహా ఇచ్చారు సంగీతం నేర్చుకోమని. అది ధ్యానంలా సాయపడుతుందన్నారు. అప్పుడే ఫణికర్ తో పరిచయం. తనకు గాయకుడిగా పేరు తెచ్చుకోవాలనే కోరిక ఉంది. అలా సదాశివంగారి క్లాసులో చేరాడు. ఇద్దరం స్నేహితులం అయ్యాము. తొమ్మిదో తరగతినుంచి ఇంటర్ వరకూ సదాశివంగారి సంగీతపు క్లాసులో గడిపినవన్నీ మధురక్షణాలే! ఆ ఇంట్లోకి అడుగుపెట్టగానే అన్నివైపుల నుంచి సంగీతమే వినిపించేది. గడపతాకితే గమకాలు పలికేవి. తలుపులు తాళం వేసేవి. మా సంగీత శిక్షణ సరళీస్వరాలతో మొదలై దాటుస్వరాలు, జంటస్వరాలు, అలంకారాలు, పిళ్ళారిగీతాలు, వర్ణనలు... ఆ తర్వాత కీర్తనలు.

ఇంటర్ తర్వాత మెడిసన్ లో సీటొచ్చి నేను, నేషనల్ డిఫెన్స్ అకాడమీలో సీటొచ్చి ఫణికర్, వేరే రాష్ట్రాలకు వెళ్ళిపోయాం. మా సంగీత సాధన అక్కడా మొదలయింది. నా మైగ్రేన్ తలనొప్పి పూర్తిగా తగ్గిపోయింది. మెడిసన్ చదువు ప్రశాంతంగా సాగడానికి సదాశివంగారు నేర్పిన సంగీతం చాలా ఉపయోగపడింది. ఎమ్. బి. బి. ఎస్. అయిన తర్వాత ఒక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పోస్టింగ్ వచ్చింది. ఆ తర్వాత మేనత్తకూతురితో పెళ్ళి. తను లెక్చరర్. ఇద్దరివి వేర్వేరు ఊళ్ళల్లో ఉద్యోగాలు. పెళ్ళయి ఐదేళ్ళయినా జన్యుసంబంధమైన కారణాలవల్ల మాకు పిల్లలు కలగలేదు. ఇద్దరికీ సంగీతాభిరుచి ఉంది. తను బాగా పాడుతుంది. మాకు పిల్లలు లేని లోటు సంగీతం తీరుస్తోంది.

ఇలా నా జీవితంలో ప్రతీ దశలోనూ సంగీతమే వెన్నుదన్నుగా నిలుస్తోంది. దానికి ఆద్యుడైన సదాశివంగారూ నాలో ఒక భాగం అయిపోయారు.

పిల్లలులేరనీ, ఎంతకాలం ఇలా ఉంటారనీ బంధువులు, ఆత్మీయులు శతపోరడంతో బాబునో, పాపనో దత్తత తీసుకోడానికి నిర్ణయించాము. అయితే ఇద్దరం వేరు వేరు ఊళ్ళల్లో ఉండడంతో వీలుకాలేదు. ఇప్పుడు ఒకచోట కొచ్చాము. కనుక ఆ పని మొదలెట్టాలి అనుకున్నాను.

★★★★

తరువాతిరోజే ఆదివారం. సదాశివంగారి ఇంటికి బయలుదేరాము నేను, నా శ్రీమతి. శివాలయం కోనేటివీధి. రంగువెలసిన డాబాఇల్లు. ఆ చిరునామా మనసు పొరల్లో పదిలంగా ఉంది. ఇప్పుడు ఆ దృశ్యం మారింది. ఆ రంగు వెలసిన డాబాస్థానంలో

నాలుగు ఫ్లోర్లున్న గ్రూప్ హౌసింగ్. అటువైపుగా వెళుతున్న ఒక పెద్దాయనను అడిగాను. "సదాశివంగారి ఇల్లెక్కడా?!" అని. ఆయన నావంక ఆశ్చర్యంగా చూసి "మీరు ఈ ఊరికి కొత్తా?! కొడుకులు పాతిల్లు పడగొట్టించి ఈ ఇల్లు కట్టారు. అంతా అద్దెకిచ్చేసి రెండు గదులుంచారు ఈయనకోసం, తల్లిగారికోసం. ఆవిడపోయి ఆరునెలలయింది. పిల్లలంతా అమెరికాలో, ఈయనొక్కడే ఇక్కడ. ఈమధ్యనే మతిస్థిరం లేకుండా తిరగడంతో ఎవరో పనిపిల్లను పెట్టారు చూసుకోడానికి." అంటూ ఆయన వెళ్ళిపోయాడు.

కారుదిగి లోపలకు నడిచాము. ఇరవయ్యేళ్ళ అమ్మాయి తలుపు తీసింది.

"మీరెవరు?" అంది.

"సదాశివంగారి దగ్గర సంగీతం నేర్చుకున్నాను." చెప్పాను.

"అయ్యగారికి బాగోలేదు. ఎవరినీ గుర్తు పట్టేదశలో లేరు..."అంది.

"ఒకసారిచూసి వెళిపోతాము" అన్నాను.

"సరే. రండి" అంటూ లోపలకు వెళ్ళింది.

ఆమెను అనుసరించాము. చిన్న గది. లైట్లు పలచగా వెలుగుతున్నాయి. చిందరవందరగా బట్టలు. గుప్పుమంటూ ముక్కు పగిలేలా వాసన. లోపల గదిలో నేలమీద బొమ్మలు ముందేసుకుని ఆడుకుంటున్న ఒకప్పటి సంగీతవిద్వాంసులు సదాశివం. పెరిగిన గెడ్డం, తైలసంస్కా లేని జుట్టు, మాసిన లాల్చీ, పైజమా.

నిత్యం రాగాలాపనలో, స్వరసంగమం లాంటి ఆ ఇంట్లో నిశ్శబ్దం తాండవిస్తోంది.

"నమస్కారం మాస్టారూ!" అన్నాను. ఆయన తలెత్తలేదు. నన్ను గుర్తించే స్థితిలో లేరు.

ఎంతోమందికి శృతిబద్ధమైన సంగీతం నేర్పించిన సదాశివంగారి జీవనరాగం శృతి తప్పింది.

తెల్లటిలాల్చీ, 'పైజమాతో మందహాసం చిందే ముఖారవిందంతో నిత్యం రాగరంజితంగా వుండే ఆయనను ఆ స్థితిలో చూసిన నాకు కన్నీరు ఆగలేదు. ఇద్దరం వేగంగా ఆ ఇంట్లోంచి బయటకు వచ్చేసాము. కారులో కూర్చున్నా ఆయన దీనావస్థ కళ్ళముందు మెదులుతోంది. పిల్లలంతా అమెరికాలో ఉన్నారు. తోడుగా, నీడగా నిలిచే భార్యలేదు. ఆదరించే బంధువులు లేరు. అందుకనేమో ఆయన మతితప్పింది. వృద్ధాప్యంలో శాపగ్రస్తుడిని చేసిన అల్జీమర్స్. అందరినీ మర్చిపోయే మానసికస్థితి. ఇంకా ఖచ్చితమైన కారణం కనిపెట్టలేని వ్యాధి. మెదడు కణాలు కుంచించుకుపోయి పరిమాణం తగ్గిపోవడంవల్ల ఈ వ్యాధి కలుగుతుందని ఒక పరిశోధన. ఇంటికొచ్చినా ఆయన నా మనోఫలకం నుంచి చెరిగిపోలేదు.

★★★★

తరువాతి రోజు పేషంట్లను చూసి, మహిళాశిశుసంక్షేమ కార్యాలయానికి బయలుదేరాను. దత్తత స్వీకరణ గురించిన వివరాలు తెలుసుకుందామని. కారు పార్క్ చేసి లోపల కలిసిన అధికారిని అడిగాను. ఆయనో అప్లికేషన్ ఇచ్చారు.

"దీన్ని పూర్తి చేసి, మేం అడిగిన డాక్యుమెంట్లను జతచేసి, కట్టవలసిన ఫీజుతో ఆన్లైన్లో పేరు నమోదు చేసుకోవాలి. సంవత్సరం తర్వాత అనాథ శరణాలయంలో లాటరీపద్ధతి ద్వారా పిల్లలను దత్తతకోసం స్వీకరించవచ్చును." అన్నాడాయన.

"సంవత్సరమా?!" అంటూ నోరు వెళ్ళబెట్టాను.

"ఏమో ఇంకా ఎక్కువ పట్టవచ్చు." అంటూ ఆయన తను చదువుతున్న ఫైలులోకి తల దూర్చాడు.

ఆయన మాటలు షాక్ కలిగించాయి. "దత్తత వెనుక ఇంత తతంగమా!" అనుకుంటూ ఆ ఆఫీసులోంచి బయటకొచ్చి కారెక్కాను.

మనసులో ఏదో దిగులు. చిరకాలంగా పిల్లలకోసం తపన పడుతున్న శ్రావణికి ఇదిఆశనిపాతం!

మెల్లగా డ్రైవ్ చేస్తున్నాను. ఫోన్ మోగింది. అవతల లైన్లో ఫణికర్.

"బాగాలేదు సదాశివంగారి పరిస్థితి." అంటూ మొత్తం వివరించాను.

"అయ్యో...!" అంటూ నిట్టూర్చాడు. క్షణంవరకూ మౌనం. వెంటనే అన్నాడు.

"మీ దత్తత స్వీకారం ఎంతవరకూ వచ్చింది?"

"చాలా పెద్ద తతంగం. రెండు మూడు సంవత్సరాల సమయం పట్టేటట్టు వుంది." అన్నాను దిగులుగా.

"సరే. ముందు అప్లికేషన్ పెట్టు. నిరాశపడొద్దు." ఫోన్ పెట్టేసాడు.

కారు ముందుకు సాగుతోంది. శ్రావణి గురించి నా ఆలోచనలు. ఆమెకు తల్లి కావాలనే తపన. అది తీరే అవకాశంలేదు. అందుకోసం ఒక పాపనో, బాబునో దత్తత తీసుకోవాలని, ఆ కోరికా తీరేటట్లులేదు. ఆలోచనలు తెగడంలేదు. బుర్రవేడెక్కుతోంది.

ఒక కప్పు కాఫీ తాగితే బావుంటుంది. పక్కనే చిన్నకాఫీ బంకు. కారు పక్కకు తీసి ఆపాను. కాఫీ ఆర్డర్ ఇచ్చి ఆలోచిస్తూ నిలుచున్నాను. ఇంతలో మళ్ళీ ఫణికర్ నుంచి ఫోన్. ఫోన్ ఎత్తాను.

"ఒక విషయం. చాలాముఖ్యమైంది." అన్నాడు.

"సరే చెప్పు!" అన్నాను.

శిశు సంక్షేమశాఖ వారి ప్రమేయం లేకుండా ఒక బాబును దత్తత తీసుకునే అవకాశం ఉంది." అంటూ చెప్పడం మొదలెట్టాడు ఫణికర్.

ఆ మాటలు వినగానే నాలో చిన్న అలజడి, ఆలోచన్లో పడ్డాను.

ఫణికర్ సంభాషణ అయిపోయినా ఇంకా ట్రాన్స్ లోనే ఉన్నట్టనిపించింది. వెంటనే శ్రావణికి ఫోన్ చేసాను. ఫణికర్ చెప్పింది చెప్పాను. ఏ ఆలోచనా లేకుండా వెంటనే చెప్పింది.

"మీఇష్టం. నాకేమీ అభ్యంతరం లేదు."

ఆ మాటలతో కొండంత రిలీఫ్. మనసులో ఏదో సాంత్వన.

★★★★

తరువాతి రోజు -

"బాబును తీసుకువస్తున్నాను. చూసుకోడానికి ఒక ఆయానూ తీసుకువస్తున్నాను. బాబు కోసం రూమ్ రెడీ చెయ్యి." అంటూ ఆస్పత్రినుంచి శ్రావణికి ఫోన్ చేసాను.

"అలాగే..." అంది.

గంట తర్వాత బాబుతోనూ, ఆయాతోనూ ఇంటి దగ్గరకొచ్చాను.

శ్రావణి హారతి పళ్లెంతో ఎదురయ్యింది. ఆ తర్వాత ఆయా సాయంతో తలస్నానం చేయించింది. కొత్తబట్టలు తొడిగింది. అన్నం కలిపి తినిపించింది. అరగంటతర్వాత పనులన్నీ ముగించుకుని నేను చదువుకుంటున్న రూములోకి వచ్చి కూర్చుంది. చాలా అలసిపోయినట్టు కనిపించినా ఆమె ముఖంలో ఏదో సంతోషం.

"నిదురించే తోటలోకి పాట ఒకటి వచ్చింది. కన్నుల్లో నీరు తుడిచి, కమ్మటికల ఇచ్చింది." అంటూ పాటపాడి

"ఆ తర్వాత!" అంది నావంక చూసి నవ్వుతూ.

నాకు చాలా ఇష్టమైన శేషేంద్రశర్మ గారి గీతం గుర్తు చేసుకుంటూ -

"రమ్యంగా కుటీరాన రంగవల్లులల్లింది

దీనురాలి గూటిలోన దీపంగా వెలిగింది

శూన్యమైన వేణువులో ఒక స్వరం కలిపి పాడింది

ఆకురాలు అడవికి ఒక ఆమని దయచేసింది"

అంతవరకే వచ్చు అన్నాను పాడడం ఆపి –

పాట గుర్తు చేసుకుంటూ ఆలోచనల్లో పడింది శ్రావణి.

"విఫలమైన కోర్కెలు వేలాదే గుమ్మంలో ఆశల

అడుగులు తడబడి అంతలో పోయాయి –

కొమ్మల్లో పక్షుల్లారా, గగనంలో మబ్బుల్లారా

నదితోసుకుపోతున్న నావను ఆపండి

రేవు, బావురుమంటోందని నావకు చెప్పండి" –

నాకు, శ్రావణికీ ఆశ్చర్యం. పాటపాడేది ఇద్దరమూ కాదు. లోపల గదిలోంచి పాట పాడుతున్నది బాబే! అదృష్టం కలిసొస్తే నడిచివచ్చే కొడుకు పుడతాడంటారు. మాకు పాటలు పాడే కొడుకు దొరికాడు. గతం మర్చిపోయినా, స్వరగతులు మర్చిపోని సదాశివంగారు పాడుతున్నారు రాగయుక్తంగా–

ఇద్దరం సంతోషంగా లోపల గదిలోకి పరిగెత్తాము. ఇంతలో బయట జీపు ఆగిన శబ్దం వినిపించింది. "సార్" అంటూ బయట బెల్ కొట్టిన చప్పుడు. గబగబా బయటకొచ్చాను. ఆగిన పోలీసువారి వాహనంలోంచి ముగ్గురు పోలీసులు దిగారు.

నాలో ఆశ్చర్యం... కొద్దిగా ఆందోళన. వారివంకే చూస్తూ ఉండిపోయాను.

"మీరేనా డాక్టర్ జగదీష్?" అన్నాడొక పోలీస్.

"ఔను." అన్నాను.

"డాక్టరై ఉండీ మీకిదేం పని సార్? మీమీద కిడ్నాప్ కేసు పెట్టారు. సదాశివం అనే వ్యక్తిని కిడ్నాప్ చేసారని, సెక్షన్ 360 క్రింద పదేళ్ళు శిక్ష పడుతుంది. కేసు పెట్టింది అమెరికాలో ఉన్న వారిపిల్లలు." అన్నాడు మరో పోలీసాయన నావంక కోపంగా చూసి–

వెంటనే ఆలోచనల్లో పడ్డాను. నాకిపుడు పూర్తిగా అర్థమయింది. నేను సదాశివంగారిని వారి ఇంట్లోంచి తీసుకొచ్చి నా సంరక్షణలో ఉంచుకోవడం ఒక సాహసమే అని చాలామంది ఎందుకన్నారో నాకిపుడు పూర్తిగా అవగతమయింది.

ఫణికర్ కూడా తను సరిహద్దులో శతృసైన్యంలో చేసే యుద్ధంలాంటిదే ఇదీ అన్నాడు. ఎప్పుడు ముగుస్తుందో తెలీదు...! ఔను తప్పదు. యుద్ధం మొదలెట్టిన తర్వాత మధ్యలో ఆపలేం కదా...ఏమైనా ఈ యుద్ధంలో పూర్తిగా పోరాడడానికే నిశ్చయించాను.

"ఇంతకీ మీరు కిడ్నాప్ చేసిన సదాశివం గారెక్కడ?" అన్నాడు అంతవరకూ నోరువిప్పని ఇంకో పోలీసు. లోపలగదివైపు చేయి చూపించి వారితో ముందుకు నడిచాను.

లోపల బెడ్రూములో కనిపించిన దృశ్యం చూసి పోలీసులు ఒక్క క్షణం ఆగిపోయారు. టాయిలెట్ కు వెళ్ళిన సదాశివంగారి డైపర్ తీసి శరీరాన్ని తుడుస్తోంది శ్రావణి. వెంటనే వచ్చిన ఆ ముగ్గురు పోలీసువారు ముక్కులకు జేబు రుమాళ్ళు అడ్డం పెట్టుకుని ఎంత వేగంతో లోపలకు వచ్చారో, అంతే వేగంతో బయటకు నడిచారు. నేనూ వారిని అనుసరించాను. పోలీసులు నావంక పరిశీలనగా చూసారు..రెండు చేతులూ జోడించారు. వారి ముఖాలు చూసిన నాకు ఆశ్చర్యం. చాలా ప్రశాంతంగా ఉన్నారు.

"సార్ మమ్మల్ని క్షమించండి. మీతో కోపంగా మాట్లాడాం. శిక్ష వెయ్యాల్సింది మీకు కాదు, ఫిర్యాదు చేసిన సదాశివంగారి సంతానానికి." అంటూ ముందుకు కదిలారు.

"ఆగండి. నమస్కారం చెయ్యాల్సింది నాకు కాదు, నా శ్రీమతి శ్రావణికి. ఆ అరవయ్యేళ్ళ పసివాడిని తన కన్నబిడ్డలా ఆదరిస్తున్నందుకు ఆ సెల్యూట్ శ్రావణికే." అన్నాను నా కళ్ళల్లోకి ఉబికివస్తున్న కన్నీటిని తుడుచుకుంటూ –

పోలీసులు ముగ్గురూ ఒక్కసారిగా తమ బూట్లను దగ్గరగా చేర్చి లోపల గదిలో ఉన్న శ్రావణికి సెల్యూట్ చేసారు.

గదిలోంచి "నిదురించే తోటలోకి పాట ఒకటి వచ్చింది..."

పాట మొదలయ్యింది మళ్ళీ.

# ఆకలి పాదయాత్ర!

**జడా సుబ్బా రావు**

మళ్ళీ మొదలయింది!
కంఠానికి తాళాన్ని
కాళ్లకు సంకెళ్లను బిగించిన
రాకాసి యాత్ర మళ్ళీ మొదలయింది!

ఉగ్గబట్టిన ఊపిరి చుక్కలు
గుక్కెడు మంచినీళ్లై దాహం తీర్చకముందే
దాటివచ్చిన దిగులుకొండల గుదిబండల
ఆయాసం తీరకముందే
చావు యాత్ర మళ్ళీ మొదలయింది!

కళ్లల్లో ఆశల్ని
కాళ్లల్లో సత్తువను పోగేసుకుని
రహదారులపై దగ్ధగీతం రాసిన
ఆకలియాత్ర మళ్ళీ మొదలయింది!

ఊరి తలపేదో ఊరిస్తూ ఉంటుంది
గుక్కపట్టిన పసిపిల్లల ఏడుపేదో
గుండెల్ని నిలువునా కోస్తుంటుంది!
ఎదురుచూపుల్తోనే
ఆకలిదప్పులు తీర్చుకున్న
ముడుతల దేహాల మూలుగుల్ని
మోసుకు తిరిగే
ఆకలి పాదయాత్ర మళ్ళీ మొదలయింది!

నడిచీ నడిచీ
ఆ దారంతా ఎరుపెక్కిపోయింది
ఎండిన పెదాల్ని తడుపుకుంటూ
ఎండమావుల వెంట సాగిన
శ్రమజీవుల చెమట చుక్కలతో
ఆ దారంతా కన్నీటి సంద్రమై
కుమిలిపోయింది!

---

*With Best Wishes from*

SONA® JEWELERS

AITA

*With Best Wishes from*


# SOMIREDDY
LAW GROUP

## Our Services

Immigration
Litigation
Corporate Law
Criminal / Traffic
Personal Injury
Family Law
Wills, Trusts & Estates



www.somireddylaw.com

**New Jersey Office:**

5 Independence Way,
Suite 200, Princeton,
NJ 08540
Phone: +1 (703) 544-2200
Email: NJlegal@somireddaw.com

**Virginia Office:**

One Loudoun,
20745 Williamsport Pl, Suite 380 & 390,
Ashburn - VA 20147
Phone: +1 (703) 544-2200
Email: info@somireddylaw.com

Offshore Office Locations: Hyderabad, India

MOVERS.Com



# Local Moving, Long Distance Moving, Auto Shipping or International Moving

## THE MOVERS.COM ADVANTAGE

Since 2001, we have seen the moving industry go through fundamental changes. This helped us perfect a platform for you to easily and securely request multiple quotes from vetted moving service providers. We also provide you with helpful guides and resources to take control of your move every step of the way.

## OUR MOVING SERVICES

Whether you're moving across the block or the globe, you will find the right services for your needs. Our network consists of local, long distance and international movers. We also offer services for any type of move, including auto transportation, small moves, truck rentals, storage, and moving labor.

## THE MOVERS.COM PHILOSOPHY

We help people move every day, so we know what a fair, hard-working, and professional mover is comprised of. Before a moving company joins our network, we check that they have fulfilled any state and federal regulatory compliances.



Vidya Garapati - CEO

**Call us for free Quotes**

**1-866-343-1243**